ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

బాపట్ల జిల్లా వార్తలు

5 గురువారం 9 మే 2024



గొట్టిపాటికి.. జై

- సంతమాగులూరులో పెరుగుతోన్న మద్దతు
- వైసీపీని వీడి సైకిలు ఎక్కుతున్న మండల కీలక నేతలు

అద్దంకి, మే 8: అద్దంకి నియోజకవర్గంలోని సంతమాగులూరు మండలం టీడీపీ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే అయిన గొట్టిపాటి రవికుమార్‌కు జై కొడుతోంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీకి ఏకపక్ష విజయం వచ్చిన మండలంలో ప్రస్తుతం సీన్ పూర్తిగా రివర్స్ అయింది. వైసీపీ తరఫున విజయం సాధించిన ప్రజాప్రతినిధులు పార్టీని వీడి టీడీపీ కండువా కప్పుకున్నారు. వైసీపీలో కీలక పదవుల్లో ఉన్న నేతలు కూడా రాజీనామా చేసి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. అత్యధిక గ్రామాల్లో వైసీపీ వర్గీయులు ఏకపక్షంగా టీడీపీకి మద్దతు పలుకుతున్నారా అన్న విధంగా పరిస్థితి మారిందన్న అభిప్రాయం సర్వత్రా నెలకొంది. వైసీపీకి పట్టున్న ఏల్చూరు, సంతమాగులూరు, కొమ్మాలపాడు గ్రామాల్లో టీడీపీకి బలం పెరిగింది. కొమ్మాలపాడులో గొట్టిపాటి హయాంలో చేసిన అభివృద్ధి, గ్రామంలో ముస్లిం కుటుంబాలకు అప్పటి ప్రభుత్వం నుంచి అందిన లబ్ధి గొట్టిపాటికి కలిసి వచ్చే అంశంగా మారింది. సంతమాగులూరులో వైసీపీకి మద్దతు పలికే ప్రధాన సామాజికవర్గ నేతలు టీడీపీలో చేరడంతో టీడీపీ బలం పెరిగేందుకు దోహదపడింది. ఏల్చూరులో రెండు వర్గాలుగా ఉండే ఓ ప్రధాన సామాజిక వర్గం ఈ విడత ఏకమై టీడీపీకి మద్దతు తెలుపుతున్నట్లు తెలుస్తోంది. ఇటీవల ఏల్చూరులో జరిగిన గొట్టిపాటి ప్రచారం లో కూడా పలు సామాజిక వర్గాల నుంచి అనూహ్య మద్దతు లభించింది. ఈ విడత పలు గ్రామాలో వైసీపీ నేతలు కూడా సైకిలెక్కడంతో ఆయా గ్రామాల్లో మెజార్టీ పెరిగేందుకు దోహదపడుతుందని టీడీపీ నేతలు అంచనా వేస్తున్నారు. ప్రత్యేక కేడర్ ఉన్న వైసీపీ రాష్ట్ర కార్యదర్శి అట్లా చిన వెంకటరెడ్డి తన అనుచరులతో కలిసి చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరిన విషయం తెలిసిందే. వైసీపీ మండల కన్వీనర్లుగా పనిచేసిన అట్లా పెద వెంకటరెడ్డి, చింతా రామారావు, ఎంపీపీ యలమంద, సంతమాగులూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ప్రసన్నరాజ్‌కుమార్ టీడీపీలో చేరారు. వెల్లలచెరువు సొసైటీ ప్రెసిడెంట్ చింతా శ్రీధర్‌బాబు, ఆలూరి శ్రీనివాసరావు, ఏల్చూరు నేతలు చినగాలెయ్య, అంకిరెడ్డి, అంజిరెడ్డి, సర్పంచ్ సంఘం మండల అధ్యక్షుడు, పుట్టావారిపాలెం సర్పంచ్ సన్నెబోయిన గురుయాదవ్, తేలప్రోలు వెంకటరావు, పాతమాగులూరు సర్పంచ్ జిర్రా విజయబాబు, సంతమాగులూరు సర్పంచ్ పి.నాగేశ్వరరావు, వెల్లలచెరువు సర్పంచ్ శ్రీను, అడవిపాలెం సర్పంచ్ హనుమంతరావు, చవిటిపాలెం సర్పంచ్ ఏడుకొండలు, మిన్నెకల్లు సర్పంచ్ ముప్పాళ్ల శ్రీనివాసరావు, తంగేడుమల్లి సర్పంచ్ రంగనాథబాబు, మక్కెనవారిపాలెం సర్పంచ్ దారా సుజాత, కొమ్మాలపాడు సొసైటీ అధ్యక్షుడు ఉక్కు, ఎంపీటీసీ లు ఆదాం షఫీ, విజయ్, పల్లెపోగు వీరయ్యతో పాటు పలువురు గ్రామస్థాయి నేతలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. దీంతో గతంలో ఎన్నడూ రాని విధంగా మండలంలో టీడీపీకి మెజార్టీ వచ్చే అవకాశం ఉందని టీడీపీ నేతలు అంచనా వేస్తున్నారు.



ఏల్చూరులో ప్రచారంలో టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి



రవికుమార్ సమక్షంలో టీడీపీలో చేరుతున్న ఏల్చూరు నేతలు

గొట్టిపాటి కుటుంబంతో అనుబంధం

మార్టూరు ఎమ్మెల్యేలుగా గొట్టిపాటి హనుమంతరావు, గొట్టిపాటి నరసింహారావు, గొట్టిపాటి రవికుమార్ ఉన్న సమయంలో సంతమాగులూరు మండల నేతలకు వారితో అనుబంధం ఉంది. మండలంలో మూడు తరాల ఓటర్లు గొట్టిపాటి కుటుంబానికి ఓట్లు వేశారు. మార్టూరు నియోజకవర్గం 2009లో రద్దు కావడంతో సంతమాగులూరు మండలం అద్దంకి పరిధిలోకి వచ్చింది. రవికుమార్ కూడా మూడు ఎన్నికల నుంచి ఇక్కడే వరుస విజయాలు సాధించారు. నాలుగోసారి కూడా అద్దంకి నుంచి పోటీ చేస్తుండడంతో సంతమాగులూరు మండలంతో మరింత అనుబంధం పెరిగింది. మండలంలో ఓటర్లకు రవికుమార్ అంటే ప్రత్యేక అభిమానం. ఈ క్రమంలోనే ఇప్పటికీ ఆయన్ను వృద్ధుల నుంచి యువకుల వరకు ముద్దుగా బుజ్జి అని పిలవడం విశేషం. దీనికి తోడు వైసీపీ అభ్యర్థి స్థానికేతరుడు కావడం, నేతలను, ఓటర్లను కలుపుకోవడంలో వెనుకబడటం కూడా రవికుమార్‌కు బాగా కలిసి వచ్చే అంశంగా మారింది. ఇలా అన్ని విషయాలు గొట్టిపాటికి కలిసి వచ్చి ఈ విడత టీడీపీకి అత్యధిక మెజార్టీ వచ్చేందుకు దోహదపడుతుందని టీడీపీ శ్రేణులు అంచనా వేస్తున్నాయి.



సైకిలెక్కిన సంతమాగులూరు నేతలు



సంక్షేమంపై.. దొంగాట

- నొక్కింది.. ఉత్తుత్తి బటన్లేనా

- నాలుగు నెలల క్రితం బటన్లు నొక్కిన సీఎం జగన్
- సరిగ్గా ఎన్నికలు జరిగే రోజుల్లో నగదు బదిలీకి ఎత్తులు
- కోడ్ కొరడా ఝుళిపించడంతో నేడు దొంగ ఏడ్పులు
- ప్రతిపక్షాలు అడ్డుకున్నాయంటూ మొసలి కన్నీరు
- నెపం ప్రతిపక్షాలపై మోపి ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు కుట్ర
- పింఛన్ల పంపిణీలోనూ అవే కుట్రలు, తప్పుడు ఆరోపణలు
- మూడు జిల్లాల్లో 10 లక్షల మంది ఎదురు చూపులు

తానొకటి తలిస్తే.. దైవం ఒకటి తలచిందన్నట్లుగా తయారయింది అధికార వైసీపీ పరిస్థితి. ఎన్నికల కోడ్‌కు ముందు సంక్షేమ పథకాల బటన్లు నొక్కి సరిగ్గా ఎన్నికలు జరిగే సమయంలో లబ్ధిదారుల ఖాతాల్లో నగదు బదిలీచేసి ఓటర్లకు గాలం వేద్దామనుకుంటే.. ఎన్నికల కమిషన్ ఆ కుట్రలను భగ్నం చేసింది. సీఎం జగన్‌రెడ్డి పదే పదే చెబుతున్న దేవుడి స్క్రిప్టు అదేనేమో! ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రభావితం చేసేలా సంక్షేమ పథకాల పేరుతో నిధులు కుమ్మరించి ఓటర్లను గంపగుత్తగా కొనేయాలన్న అధికార వైసీపీ కుట్రలకు ఆ పైవాడు అలా కళ్లెం వేసినట్లున్నాడు. దీంతో సీఎం జగన్‌రెడ్డి, ఆయన అనుచర వైసీపీ నాయకగణం 'అనుకున్నది ఒక్కటి.. అయినది ఒక్కటి' అనుకుంటూ లబోదిబో మంటున్నారు.

ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత వైసీపీకి చెందిన కాంట్రాక్టర్లకు దాదాపు రూ.16వేల కోట్ల బిల్లులు చెల్లించారు. ఇప్పుడు చెప్పండి ఎవరిది తప్పు..? ఇదీ సోషల్ మీడియాలో ఓ వ్యక్తి ఆవేదన.

ఊసేలేని చేయూత

చేయూత పథకం కింద 45 నుంచి 60 ఏళ్ల మధ్య వయసున్న డ్వాక్రా మహిళలకు ప్రభుత్వం 4 విడతల్లో రూ.75వేలు ఇస్తానని హామీ ఇచ్చింది. గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో 2లక్షల 70 వేల మంది లబ్ధిదారులు న్నట్లు ప్రభుత్వం గుర్తించింది. వారందరికీ నాలుగో విడత చేయూత కింద రూ.425 కోట్లు అందాల్సి వుంది. మార్చి 7వ తేదీన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పథకానికి సంబంధించి బటన్ నొక్కారు. కానీ ఈరోజు వరకూ చాలా మందికి చేయూత దక్కలేదు. దాదాపు మూడో వంతు మందికి నగదు అందలేదని తెలుస్తోంది.

గుంటూరు, మే 8 (ఆంధ్రజ్యోతి): నాడు నొక్కింది ఉత్తుత్తి బటన్లేనా?... సార్వత్రిక, అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అధికార వైసీపీ పలు సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు హడావుడి మొదలుపెట్టింది. ఎన్నికలు దగ్గర పడే సమయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆయా పథకాలను ప్రారంభించారు. జనవరి 23వ తేదీన ఆసరా పథకాన్ని ప్రారంభించిన సీఎం, మార్చి రెండోవారం నుంచి సార్వత్రిక ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చే అవకాశం ఉండడంతో హడావుడిగా మార్చి 1న విద్యాదీవెన, మార్చి 7న చేయూత పథకాలను ప్రారంభించారు. లబ్ధిదారుల ఖాతాలకు నగదు బదిలీ చేస్తున్నట్లు బటన్లు నొక్కారు. కానీ ఇప్పటివరకూ ఆయా పథకాలకు సంబంధించిన నగదు మాత్రం లబ్ధిదారుల ఖాతాలకు బదిలీ కాలేదు. దానిని బట్టి ఆరోజున ముఖ్యమంత్రి నొక్కింది ఉత్తుత్తి బటన్లేనని తెలుస్తోంది. కాగా ఆయా పథకాలకు సంబంధించిన నగదును సరిగ్గా ఎన్నికలకు నాలుగైదు రోజులకు ముందు బదిలీ చేయాలని ప్రభుత్వ పెద్దలు భావించినట్లు తెలుస్తోంది. ఎన్నికల సంఘం జోక్యంతో దానికి కళ్లెం పడింది.

అడ్రస్ లేని ఆసరా

గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో ఆసరా పథకం ద్వారా డ్వాక్రా రుణమాఫీ అర్హత పొందిన మహిళలు 7 లక్షల మంది వున్నారు. జిల్లా గ్రామీణా భివృద్ధి శాఖ (డీఆర్‌డీఏ), పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) శాఖల పరిధిలోని డ్వాక్రా సంఘాల్లో విభజిత గుంటూరు జిల్లాలో 29,322 డ్వాక్రా సంఘాలకు చెందిన 2 లక్షల 86వేల మందికి 246 కోట్ల రూపాయలు, పల్నాడు జిల్లాలో 25,168 గ్రూపుల్లో 2,47,833 మందికి ఆసరా కింద రూ.190 కోట్ల రూపాయలు, బాపట్ల జిల్లాలో 30,604 గ్రూపులకు మూడు లక్షల మందికి రూ.263 కోట్లు ఆసరా పథకం కింద నాలుగో విడత రుణమాఫీ జర గాల్సి వుంది. నాలుగో దఫా కింద ఈ ఏడాది జనవరి 23న సీఎం ఆసరా పథకం బటన్ నొక్కారు. ఆ రోజున లబ్ధిదారులకు అక్షరాలా 700 కోట్ల రూపాయ ల రుణమాఫీ జరగాలి. కానీ ఈరోజు వరకూ అంద రికీ రుణమాఫీ డబ్బు వారి ఖాతాల్లోకి బదిలీ కాలేదు.

జగనన్న విద్యాదీవెన జాడేది?

మార్చి నెల 1వ తేదీన సీఎం జగన్మోహన్‌రెడ్డి జగనన్న విద్యాదీవెన మూడో విడత పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం కింద ఉమ్మడి జిల్లాలోని 35 వేల మంది విద్యార్థులకు రూ.41 కోట్ల ఫీజు రీ యింబర్స్‌మెంటు కింద విడుదల కావాల్సి ఉంది. సీఎం ఈ పథకానికి సంబంధించి బటన్‌నొక్కి 70 రోజులైనా ఒక్క రూపాయి కూడా విడుదల కాలేదని తెలుస్తోంది. గడిచిన రెండునెలల్లో రాష్ట్ర ప్రభుత్వం రూ.20,450 కోట్ల రూపాయలు అప్పులు తెచ్చింది. వైసీపీ అనుకూల కాంట్రాక్టర్లకు దాదాపు రూ.16వేల కోట్ల బిల్లులు చెల్లించింది. కానీ నాలుగు నెలల క్రితం బటన్ నొక్కిన ఆసరా, రెండు నెలల క్రితం బటన్లు నొక్కిన విద్యాదీవెన, చేయూత ఈ పథకాల లబ్ధిదారులకు మాత్రం నిధులు కేటాయించలేదు. సరిగ్గా ఇంకో నాలుగైదు రోజుల్లో ఎన్నికలు జరుగుతాయనగా ఆయా పథకాలకు ప్రభుత్వం నిధులు కేటాయించింది. ఈ నాలుగైదురోజుల్లో లబ్ధిదారుల ఖాతాల్లోకి నగదు బదిలీ చేసి ఓట్లను గంపగుత్తగా కాజేయాలని చూసింది. దీనిపై ఎన్నికల కమిషన్ చర్యలు చేపట్టింది. అయాచిత లబ్ధి పొందేందుకు అధికార పార్టీ చేస్తున్న కుట్రగా భావించి అనుమతులు నిరాకరించింది. కథ అడ్డం తిరగడంతో వైసీపీ ప్రతిపక్షాలపై దుష్ప్రచారం మొదలు పెట్టింది.

లబ్ధిదారులను వంచిస్తూ.. తప్పుడు ప్రచారాలు

నాలుగు నెలలుగా పథకాలకు నిధులు కేటా యించకుండా ఉత్తుత్తి బటన్లతో లబ్ధిదారులను వంచించిన వైసీపీ, ఇప్పుడు ప్రతిపక్షాలపై నెపం మోపుతూ విష ప్రచారానికి తెరతీసింది. ఎన్నికల నియమావళికి విరుద్ధంగా వ్యవహారం వుండడంతో ఎన్నికల సంఘం కొరఢా ఝుళిపిస్తే, దానికి కారణం ప్రతిపక్షాలేనని నానా యాగీ చేస్తోంది. పింఛన్లకు నిధులు కేటాయించ కుండా ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని దుష్ప్రచారం చేసిన వైసీపీ, ఇప్పుడు ఆసరా, చేయూత, విద్యాదీవెన పథకాల విషయంలోనూ అదే పద్ధతిని అవలంబిస్తోంది. నాలుగు నెలల క్రితం ప్రారంభించిన పథకానికి కూడా ఇప్పటి వరకూ నిధులు కేటాయించని ప్రభుత్వం, ఆ పథకాలను అడ్డుకుంటోంది ప్రతి పక్షాలే అని చెప్పడం వంచనే అవుతుంది. అబద్ధపు ప్రచారాలతో ప్రజలను వంచించి ఓట్లు కొల్లగొట్టాలని చూస్తోంది. తస్మాత్ జాగ్రత్త!



రూపురేఖలు కోల్పోయిన గోవిందాపురం మేజర్ కాలువ



మరమ్మతులు.. మరిచారు

- సాగర్ కాలువల బాగుకు జగన్ మొండిచేయి
- మరమ్మతులకు నోచుకొని సాగర్ కాలువలు
- ఐదేళ్లుగా నిధులు విడుదల చేయని ప్రభుత్వం
- అధ్వాన స్థితిలో కాలువలు
- నీటి తీరువాను మళ్లించుకున్న ప్రభుత్వం
- జగన్‌కు పట్టని అన్నదాతల అందోళన

నాగార్జున సాగర్ కుడికాలువల మరమ్మతులకు ప్రభుత్వం స్పందించలేదు. నిధుల కేటాయింపును విస్మరించిన జగన్ ప్రభుత్వం ఐదేళ్లుగా కాలువలను పాడుబెట్టింది. ఏటా కాలువల రిపేర్లకు జలవనరుల శాఖ పంపే ప్రతిపాదనలను బుట్టదాఖలు చేసింది. చివరకు నీటితీరువా నిధులను కూడా దారి మళ్లించుకొని మరమ్మతులకు మొండిచేయి చూపింది. అధ్వాన్నంగా ఉన్న కాలువలను బాగు చేయాలన్న రైతుల మొరను పెడ చెవినపెట్టింది. దీంతో అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పల్నాడు, గుంటూరు, బాపట్ల, ప్రకాశం జిల్లాల పరిధిలో కాలువల రూపురేఖలు కోల్పోయి నీరు పారుదలకు ఇబ్బందికర పరిస్థితులు నెలకొన్నాయి. రైతుల ప్రయోజనాలకు పెద్దపీట వేస్తున్నామని చెప్పుకొనే జగన్ కాలువల మరమ్మతులకు నిధుల ఇవ్వకపోవడంపై ఏ సమాధానం చెబుతారు...?

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

మేజర్లు, మైనర్‌లు, సబ్‌మైనర్ కాలువలు అధ్వాన స్థితికి చేరుకున్నాయి. సాగునీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తనున్నాయి. కాలువల్లో కంపచెట్లు పెద్దఎత్తున పెరిగాయి. జమ్ము, తూటికాడ, రబ్బరు మొక్కలు కాలువల నిండా అల్లుకుపోయాయి. ఇవి నీటి సరఫరాకు అవరోధంగా మారాయి. డ్రాపులు పగిలిపోయాయి. షట్టర్లు కూడా దెబ్బతిన్నాయి, చాలా మైనర్లకు నీటిని సరఫరా చేసే తూములకు కనీసం షట్టర్లు లేకపోవడంతో నీటి సరఫరాలో నియంత్రణలేదు. నీటి పారుదల సమయంలో ఎక్కువగా నాచు పెరుగుతోంది. ఇది నీటి సరఫరాకు అవరోధంగా మారుతోంది. ఈ సమస్య మేజర్‌లు, మైనర్ కాలువల్లో అధికంగా ఉంటోంది. నాచు పెరిగిన వెంటనే తొలగించక పోవడంతో దిగువకు నీరు పూర్తి స్థాయిలో సరఫరా కావడం లేదు. మరమ్మతులు తప్పనిసరి అయినా ప్రభుత్వం నిధులు విడుదలపై స్పందించలేదు. పూర్తిగా అధ్వాన్న స్థితిలో కాలువలు ఉన్నా వీటికి మరమ్మతులు చేయించేందుకు పాలకులు కృషిచేస్తున్న దాఖలాలు లేవన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

పనులు గుర్తించినా.. నిధులు ఇవ్వకపాయే..

కుడికాలువ పరిధిలో ఈ ఏడాది కాలువలకు మరమ్మతులు నిర్వహించేందుకు జలవనరుల శాఖ ఏటా పనులను గుర్తిస్తోంది. ఇందుకు సంబంధించిన వ్యయం అంచనాలను రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతోంది. లింగంగుంట్ల, ఒంగోలు సాగర్ కాలువల జలవనరుల శాఖ సర్కిల్ పరిధిలో చేపట్టాల్సిన పనులకు సంబంధించి వ్యయం అంచనాతో ప్రభుత్వానికి గత రెండేళ్ల వరుసగా ప్రతిపాదనలు పంపారు. నిధులు విడుదల చేయకుండా ప్రభుత్వం ప్రతిపాదనలను బుట్టదాఖలు చేసింది. కట్టలు పటిష్టపరచడం, షట్టర్ల ఏర్పాటు, పూడికతీత పనులకు ప్రాధాన్యం కల్పించాల్సి ఉండగా ఈ పనులు అత్యవసరమైనా ప్రభుత్వం స్పందించక పోవడం రైతుల ప్రయోజనాలకు తూట్లు పొడిచింది.



తుర్లపాడు మేజర్‌లో పూడిపోయిన నీటిని సరఫరా చేసే తూము

నీటి తీరువా నిధులు దారి మళ్లింపు

సాగర్ కాలువల మరమ్మతులకు ఇవ్వాల్సిన నిధులను ప్రభుత్వం దారి మళ్లించుకుంది. రైతులు ఏటా నీటి తీరువా చెల్లిస్తారు. నీటి శిస్తు ద్వారా వచ్చిన ఆదాయాన్ని పంచాయతీలకు ఐదుశాతం 80 శాతం నిధులను మైనర్ ఇరిగేషన్, మేజర్ ఇరిగేషన్‌లకు కేటాయించాలి. గతంలో సాగునీటి సంఘాలు ఉండేవి. వీటికి ఎన్నికలు జరగకపోవడంతో సంబంధిత అధికారులకే నీటి సంఘాల బాధ్యతలను అప్పగించారు. ప్రాజెక్టు కమిటీ బాధ్యతలను ఎస్సీకి, డిస్ట్రిబూటరీ కమిటీల బాధ్యతలను ఈఈలకు, నీటి సంఘాల బాధ్యతలను డీఈ, జేఈలకు అప్పగించారు. ఈ నేపథ్యంలో ఆయా కమిటీల కాలువల నిర్వహణ పనులను అధికారులు పర్యవేక్షిస్తున్నారు. కాగా నీటి తీరువాకు సంబంధించిన నిధులను కాడా కమిటీల వారీగా కేటాయించాల్సి ఉంది. వసూలైన నీటి తీరువాలో 80శాతం నిధులను నీటి సంఘాలకు కేటాయించాలి. ఈ నిధుల్లో సగం మేజర్, సగం మైనర్ ఇరిగేషన్‌లకు కేటాయించాలి. 10శాతం పరిపాలనకు వినియోగిస్తారు. 15శాతం నిధులను డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు, 14 శాతం నిధులను ప్రాజెక్టు కమిటీకి కేటాయించాలి. ఇలా కేటాయింపులు ఐదేళ్లుగా జరుగుతున్న దాఖలాలు లేవు. ఇలా వచ్చిన నిధులు కాడాకు చేరుతాయి. అక్కడి నుంచి నీటి సంఘాలకు దామాషా ప్రకారం కాడా నిధులు కేటాయించాలి. నిధులు చేరకపోవడంతో మరమ్మతుల నిర్వహణ విషయంలో కూడా చేతులేత్తేసింది. ఏటా సాగర్ ఆయకట్టు పరిధిలో నీటి తీరువా ఏటా రూ.20 కోట్ల నుంచి 21 కోట్లు వస్తుందని అంచనా. రైతులు చెల్లించే నీటి తీరువాపై ఈ నిధులు ఆధారపడి ఉంటా యి. ఈ నిధులు కాడాకు చేరకుండా నేరు గా ప్రభుత్వం ఖజానాకు జమ అవుతు న్నాయి. నీటి తీరువా నిధులు దారిమళ్లిం చడంతో కాలువల నిర్వహణకు నిధుల కొరత ఏర్పడింది. ఏటా నీటి తీరువా నిధు లు మరమ్మతులకు విడుదల చేసి ఉంటే కాలువలు ఇంత అధ్వానంగా ఉండేవి కాదని రైతులు చెబుతున్నారు. గత ఐదేళ్లుగా నీటి తీరువా నిధులను ప్రభుత్వం విడు దల చేయకపోతుండటంతో రైతులు ఆందో ళన వ్యక్తం చేస్తున్నారు. రైతులు చెల్లించిన నీటి తీరు వా శిస్తు నిధులను కాలువల నిర్వహణకు ఖర్చు చేయకపోవడంపై రైతులు మండి పడుతు న్నారు. ప్రభుత్వం ఇచ్చే నిధుల మాట ఎలా ఉన్నా తాము చెల్లించే నీటి తీరువా నిధులైనా కేటాయించి అత్యవసర మరమ్మ తులైనా చేప ట్టాలని ఏటా రైతులు కోరినా ప్రభుత్వం పట్టించుకోలేదు.



కాలువ కనిపించనంతగా గుర్రపుడెక్క పెరిగిన మైనర్ కాలువ

ఎస్ఐ నాగశివారెడ్డి సస్పెన్షన్

- టీడీపీ సానుభూతిపరులే లక్ష్యంగా కేసులపై ఫిర్యాదు
- రెండు వారాల అనంతరం అకస్మాత్తుగా అధికారుల నిర్ణయం

బాపట్ల, మే 8 (ఆంధ్రజ్యోతి): టీడీపీ సానుభూతిపరులే లక్ష్యంగా కేసులతో వేధి స్తున్న ఎస్ఐ నాగశివారెడ్డిని సస్పెన్షన్ చేశారు. ఇటీవల పర్చూరు ఆర్వో కార్యాలయం వద్ద విధుల్లో ఉన్న ఎస్ఐ నాగశివారెడ్డి టీడీపీ నేతను బూతులు తిట్టారని ఏప్రిల్ 23న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఎస్పీకి ఫోన్‌లో ఫిర్యాదు చేశారు. ఆ ఘటనపై ఎస్పీ ఆదేశాలతో బాపట్ల డిఎస్పీని విచారణ చేపట్టి ఇచ్చిన నివేదికతో ఎస్ఐ నాగశివారెడ్డిపై ఎట్టకేలకు సస్పెన్షన్ వేటు పడింది. గుంటూరు రేంజ్ ఐజీ ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ ఎస్ఐని సస్పెండ్ చేస్తూ బుధవారం ఉత్తర్వులు ఇచ్చారు. బాపట్ల రూరల్ ఎస్ఐ రవిశంకర్‌రెడ్డిని బల్లికురవ ఎస్ఐగా అటాచ్ చేస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి.

అనేక ఆరోపణలు

నాగశివారెడ్డి బల్లికురవ ఎస్ఐగా ఉన్నప్పుడు అనేక ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తూ ఏకంగా పోలీస్‌స్టేషన్ లోనే వైసీపీ నేత చేత సన్మానం పొందడం తీవ్ర విమర్శలకు దారితీసింది. అదేవిధంగా టీడీపీ సానుభూతిపరుడు అనే ఒకే ఒక్క కారణంతో ఓ వృద్ధుడిపై చేయి చేసుకోవడంతో పాటు మద్యం అమ్ముతున్నారనే తప్పుడు కేసు నమోదులో కూడా ఎస్ఐ విమర్శలకు గురయ్యారు. ఇరువర్గాల మధ్య ఘర్షణలో టీడీపీ నేతలపై మాత్రమే హత్యాయత్నం కేసు నమోదు చేశారు. బల్లికురవ ఎస్ఐగా పాలకపార్టీపై స్వామి భక్తి ప్రదర్శించారని ఆరోపణలు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే ఆయన్ను పర్చూరు మండలంలోని అన్నంబొట్లవారిపాలెం వద్ద చెక్‌పోస్టు విధులకు అటాచ్ చేశారు. అయినా ఎస్ఐ తీరు మారలేదు. సిబ్బంది కొరతపేరుతో వివాదాస్పదమైన ఎస్ఐ నాగశివారెడ్డిని నామినేషన్ల సందర్భంగా పర్చూరు ఆర్వో కార్యాలయం వద్ద బందోబస్తు డ్యూటీ వేశారు. ఇక్కడ నాగశివారెడ్డి టీడీపీ నేత లక్ష్యంగా దూషణలకు దిగిన ఘటనపై బాపట్ల డీఎస్పీ నివేదికను రెండు వారాల క్రితం ఇచ్చారు. అయితే ఎస్ఐపై చర్యలు తీసుకోలేదు. పైగా సదరు ఎస్ఐ అప్పటి నుంచి మెడికల్ లీవ్‌లో ఉన్నారు. ఈ పరిస్థితుల్లో అకస్మాత్తుగా ఆయనపై సస్పెన్షన్ నిర్ణయం తీసుకోవడం వెనక ఎన్నికల కమిషన్ కఠిన నిర్ణయాలే కారణమని తెలుస్తోంది. ఈసీ వరుస పెట్టి పోలీసు అధికారులపై చర్యలు తీసుకుంటుం డటంతో ఇక్కడి పోలీసు ఉన్నతాధికారులు అప్రమత్తమై హఠాత్తుగా ఎస్ఐ నాగశివా రెడ్డిపై సస్పెన్షన్ వేటు వేసినట్లు సమాచారం.



ఆర్వో కార్యాలయం వద్ద ఎస్ఐ నాగశివారెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఏలూరి (పాత చిత్రం)

కూటమి గెలుపు రాష్ట్రానికి మేలు


వేల్పూరు ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న శ్రీకృష్ణదేవరాయలు

- టీడీపీ ఎంపీ అభ్యర్థి శ్రీకృష్ణదేవరాయలు
- జీవీ ఆంజనేయులుతో కలసి ఎన్నికల ప్రచారం
- మేళతాళాలు, హారతులతో బ్రహ్మరథం పట్టిన ప్రజలు

శావల్యాపురం, మే 8: రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టులను పూర్తి చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీర్చిదిద్దగలిగిన ఏకైక నాయకుడు చంద్రబాబు మాత్రమేనని, భావితరాల భవిష్యత్తు కోసం ప్రజలంతా కూటమిని గెలిపించాలని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. శావల్యాపురం మండలంలోని కొత్తలూరు, తుమ్మలకుంట, వేల్పూరు గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యేలు జీవీ ఆంజనేయులు, మక్కెన మల్లిఖార్జునరావులతో కలసి మంగళవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు బారీగా తరలివచ్చి నేతలకు బ్రహ్మరథం పట్టారు. మేళతాళాలతో ఎదురెళ్ళి మహిళలు హారుతులిచ్చి ఘనస్వాగతం పలికారు. శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ప్రజలందరికీ ఆదర్శంగా ఉంటూ స్వగ్రామమైన వేల్పూరుకు పేరుప్రఖ్యాతులు తేవాల్సిన బొల్లా ప్రెస్‌మీట్‌లలో మహిళలు, చిన్నారులు వినకూడని బూతులుతిడుతూ వేల్పూరు పరువు ప్రతిష్ఠలను దిగజార్చుతున్నాడని అన్నారు. ప్రతిపక్ష నాయకుల కుటుంబాల గురించి మాట్లాడుతుంటే వద్దన్నానని తనపైనే సీఎం కార్యాలయానికి ఫిర్యాదు చేశాడని, ఇటువంటి ఎమ్మెల్యే మనకు అవసరమా అని ప్రశ్నించాడు. డబ్బుందన్న అహంకారంతో విర్రవీగుతున్న బొల్లాను సొంతపార్టీ నాయకులు, కార్యకర్తలే అసహ్యించు కొంటున్నారన్నారు. గత ఎన్నికల్లో వేల్పూరులో బొల్లా కంటే ప్రజలు తనకే ఎక్కువ మెజారిటీ నిచ్చారని, మరోసారి తనను, జీవీని ఆదరించాలని కోరారు. జీవీ మాట్లాడుతూ సొంత గ్రామమని గొప్పలు చెప్పుకొనే బొల్లా వేల్పూరులో ఎస్సీ, ఎస్టీ, బీసీల్లో ఒక్కరికైనా ఇళ్ళుగానీ, సబ్సిడీ రుణాలుగానీ ఇచ్చాడా అని ప్రశ్నించారు. నియోజకవర్గంలో ప్రతిగ్రామంలో బ్రోకర్లను పెట్టుకొని పేదలకందించాల్సిన రేషన్ బియ్యం అమ్ముకొంటున్నాడని, ప్రతిగ్రామంలో బెల్టుషాపులు పెట్టించి మద్యాన్ని ఇంటింటికీ డోర్ డెలివరీ చేయిస్తున్నాడన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక బొల్లా చేసిన అక్రమాలను బట్టబయలు చేసి జైలుకు పంపడం ఖాయమన్నారు.


మాట్లాడుతున్న జీవీ ఆంజనేయులు

మక్కెన మాట్లాడుతూ జగన్ ఓడిపోతే సంక్షేమ పథకాలు నిలిచి పోతాయని వైసీపీ చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని, సంక్షేమ పథకాల స్ఫూర్తిప్రదాత ఎన్టీఆర్ అని, ఆయన స్ఫూర్తితోనే చంద్రబాబు సూపర్‌సిక్స్ పథకాలు ప్రవేశపెట్టాడన్నారు. ఇదే వేల్పూరులో రైతును చెప్పుతో కొట్టడమే కాక కేసు పెట్టించి జైలుకు పంపిన గొప్ప సంస్కృతి బొల్లాద న్నారు. జడ్పీటీసీ ఎన్నికల్లో జిల్లా మొత్తంలో శావల్యాపురం జడ్పీటీసీగా వేల్పూరు టీడీపీ అభ్యర్థి హైమావతి గెలుపొందిన విషయాన్ని బొల్లా గుర్తుంచుకోవాలన్నారు. క్రమశిక్షణ కలిగిన అభ్యర్థులు లావు, జీవీలను గెలిపించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. జడ్పీటీసీ పారా హైమావతి, టీడీపీ మండల అధ్యక్షుడు గుంటూరు సాంబశివరావు, బొల్లా పేరయ్య, యరమాసు కోటేశ్వర రావు, గడిపూడి విశ్వనాథం, గద్దె వీరమస్తాన్‌రావు, గోరింట్ల హనుమంతరావు, ఏగినాటి తిరుపతిరావు, దొడ్డా ఏడుకొండలు, సాదినేని కృష్ణమూర్తి, బోయపాటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.


వేల్పూరులో ప్రచారానికి తరలివచ్చిన జనసందోహం

జగన్ అధికారంలోకి వస్తే రాష్ట్రం సర్వనాశనం


ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న మాజీమంత్రి కొత్తపల్లి జవహర్

- మాజీ మంత్రి కొత్తపల్లి జవహర్

అమృతలూరు, మే 8: జగన్మోహనరెడ్డి మళ్లీ అధికారంలోకి వస్తే రాష్ట్రం సర్వనాశనం అవుతుందని మాజీ మంత్రి కొత్తపల్లి జవహర్ అన్నారు. బుధవారం మండల కేంద్రం అమృతలూరులో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉత్తర ఎస్సీ కాలనీలో ఆయన పర్యటించారు. అనంతరం స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో టీడీపీ నాయకుడు మట్లపూడి జయపాల్ అధ్యక్షతన జరిగిన ఆత్మీయ సమావేశంలో జవహర్ మాట్లాడుతూ మన బిడ్డల భవిష్యత్తు బాగుండాలంటే చంద్రబాబు సీఎం కావాలన్నారు. దళితుడుని హత్య చేసి ఇంటికి డోర్ డెలివరి చేసిన ఘనులు వైసీపీ ఎమ్మెల్సీ అన్నారు. హత్య చేసిన వ్యక్తిని జగన్మోహనరెడ్డి అందలం ఎక్కించాడంటే అతని నైజం తెలుసుకోవాలన్నారు. పేదలకు పెన్షన్ తీసుకు వచ్చిన పార్టీ టీడీపీయేనన్నారు. గతంలో రూ.200 ఉన్న పెన్షన్‌ను చంద్రబాబునాయుడు రూ.2000కు పెంచితే జగన్మోహనరెడ్డి 4 విడతల్లో మూడు వేలు చేశాడని చెప్పారు. కూటమి అధికారం చేపట్టిన వెంటనే ఏప్రిల్ నుంచే రూ. 4 వేలు పింఛన్‌ను అందజేయనున్నట్లు తెలిపారు. దళితులకు చెందిన 27 సంక్షేమ పథకాలను జగన్మోహనరెడ్డి రద్దు చేశాడని, చంద్రబాబు అధికారం చేపట్టిన వెంటనే వాటిని తిరిగి పునరుద్ధరిస్తారని అన్నారు. మాదిగ, మాల సామాజికవర్గాలు తనను రెండు కళ్లుగా చంద్రబాబు చెప్పారన్న విషయాన్ని గుర్తుచేశారు. గ్రేస్ ఫౌండేషన్ అధ్యక్షుడు షాలెంరాజ్ మాట్లాడుతూ దళితులకు సీఎం జగన్ తీవ్ర అన్యాయం చేశాడని, ఈ ఎన్నికలో ఆ పార్టీ అభ్యర్థులను ఓడించి, కూటమి అభ్యర్థు లను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యలవర్తి బ్రహ్మానందం, పాములపాటి వెంకటసుబ్బారావు, మూల్పూరు ఏసురత్నం, మాథ్యూస్, మూల్పూరు మాణిక్యారావు, కూచిపూడి వెంకటేష్, రమేష్, టీడీపీ, తదితరులు పాల్గొన్నారు.

జనమంతా ఓ వైపు.. జగన్ ఓ వైపు


వంగవీటి రాధాకు గజమాలతో స్వాగతం పలుకుతున్న కూటమి శ్రేణులు

- ప్రజలు కూటమిని గెలిపించాలనే సంకల్పంతో ఉన్నారు
- శ్రీకృష్ణదేవరాయులు, అరవిందబాబులు ఎంతో మంచి నేతలు
- ఎన్నికల ప్రచారంలో వంగవీటి రాధా

నరసరావుపేట టౌన్, మే 8: జనం అందరూ ఒక వైపు ఉన్నారు, జగన్ ఒక వైపు ఉన్నారు, తప్పకుండా తీర్పు జనం వైపు ఉంటుందని దివంగత వంగవీటి మోహనరంగ తనయుడు వంగవీటి రాధా అన్నారు. గురువారం నరసరావుపేటలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులకు మద్దతుగా ర్యాలీ జరిగింది. జొన్నలగడ్డ సాయిబాబా ఆలయం నుంచి సత్తెనపల్లి రోడ్డు రంగా విగ్రహం వరకూ ర్యాలీ నిర్వహించారు రాధాకు టీడీపీ శ్రేణులు గజమాలతో ఆయనకు ఘనస్వాగతం పలికారు. ముఖ్య అతిథిగా హాజరైన రాధా మట్లాడుతూ కూటమిని గెలిపించేందుకు రాష్ట్ర ప్రజలు సంకల్పంతో ఉన్నారని, ఇది పార్టీ కూటమి మాత్రమే కాదని, ప్రజా కూటమి అని అన్నారు. ఈ ప్రాంతంలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలకు మంచి పేరుందని, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవిందబాబు సౌమ్యులని, వారిని ప్రజలు గెలిపిస్తారని అన్నారు. కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా పనిచేస్తూ మద్దతు తెలుపుతున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, డాక్టర్ చదలవాడ అరవిందబాబు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నల్లపాటి రామచంద్రప్రసాదు, బులియన్ మర్చంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కపిలవాయి విజయకుమార్, సయ్యద్ జిలాని, టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు. ముందుగా జనసేన కార్యకర్తలు పట్టణంలో భారీగా బైక్ ర్యాలీ నిర్వహించారు.

ముగ్గురు ఖాకీలపై వేటు

- పల్నాడులో ఇద్దరు సీఐలు ఒక ఎస్ఐ విధుల నుంచి తప్పుకోవాలంటూ ఎన్నికల కమిషన్ ఆదేశాలు
- ఖాకీ ధరించి వైసీపీ కార్యకర్తల్లా పనిచేసినందుకు పర్యవసానం


కారంపూడి సీఐ చిన మల్లయ్య


మాచర్ల సీఐ శరత్‌బాబు


వెల్దుర్తి ఎస్సై వంగా శ్రీహరి

గుంటూరు,మే8: రాష్ట్రంలోనే అత్యంత సమస్యాత్మక నియోజకవర్గాల్లో ఒకటైన పల్నాడులోని మాచర్లలో ముగ్గురు పోలీసులపై ఎన్నికల కమిషన్ వేటువేసింది. ఖాకీ ముసుగులో వైసీపీ కార్యకర్తల్లా వ్యవహరిస్తున్నందుకు పర్యవసానంగా ఇద్దరు సీఐలు, మరో ఎస్ఐని విధుల నుంచి తప్పించింది. మాచర్ల టౌన్ సీఐ శరత్‌బాబు, కారంపూడి సీఐ చిన్న మల్లయ్య, వెల్దుర్తి ఎస్ఐ వంగా శ్రీహరిలపై బదిలీ వేటు వేసింది.

అకారణంగా తుపాకితో బెదిరింపు..

ఆరు నెలల క్రితం కారంపూడి సీఐగా బాధ్యతలు స్వీకరించిన చిన్న మల్లయ్య తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలే లక్ష్యంగా విధులు నిర్వహించారు. ఇటీవల కారంపూడిలోని టీస్టాల్ వద్ద టీ తాగుతున్న దివ్యాంగుడిని చిన్న మల్లయ్య అకారణంగా కొడుతుండడంతో అక్కడే ఉన్న టీడీపీ నాయకుడు చప్పిడి రాము ప్రశ్నించారు. దీంతో ఒక్కసారిగా నీకోసమే చూస్తున్నాను అంటూ తన తుపాకీ బయటకు తీసి రాముని బెదిరిస్తూ చొక్కా పట్టుకొని ఈడ్చి జీపులో స్టేషన్‌కు తీసుకువెళ్లాడు. విషయం తెలుసుకున్న టీడీపీ కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో పోలీస్‌స్టేషన్ ముట్టడికి వెళ్ళడంతో గత్యంతరం లేక వదిలేశాడు. ముఖ్యంగా చిన్న మల్లయ్య టీడీపీ కార్యకర్తలను స్టేషన్‌కు పిలిపించి బెదిరించడం, తప్పుడు కేసులు బనాయించి జైలుకు పంపుతానని వేధింపులకు పాల్పడం వంటి అనేక అక్రమాలకు పాల్పడ్డారు. ఇటీవల మిరియాల గ్రామంలో టీడీపీ నాయకుడు జంగా కృష్ణమూర్తి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అయితే జంగాని గ్రామానికి ఆహ్వానించిన భక్తుల శ్రీనివాస్ యాదవ్ అనే వ్యక్తికి చెందిన ట్రాక్టర్ ట్రక్కులోని వరిగడ్డికి వైసీపీ నాయకులు నిప్పు పెట్టారు. దీనిపై బాధితులు శ్రీనివాస్ యాదవ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినా సీఐ స్పందించలేదు. అయితే టీడీపీ వారిపై మాత్రం తప్పుడు కేసులు బనాయించి వేధింపులకు గురి చేశారు.

హత్యాయత్నం కేసులు బనాయింపు..

మాచర్ల టౌన్ సీఐ శరత్ బాబు చట్టాన్ని పూర్తిగా దుర్వినియోగం చేశారు. ఇటీవల మాచర్ల పట్టణంలోని ముస్లిం బజార్లో నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బ్రహ్మారెడ్డి రాకను స్వాగతిస్తూ పార్టీ కార్యకర్తలు ఫ్లెక్సీలు కడుతుండగా వారిపై వైసీపీ కార్యకర్తలు నాయకులు కర్రలతో దాడి చేసి కొట్టారు. గాయపడిన టీడీపీ కార్యకర్తలు ఫిర్యాదు చేస్తే కనీసం తీసుకోకపోగా వైసీపీ వారి నుంచి ఫిర్యాదు తీసుకొని పదిమంది టీడీపీ కార్యకర్తలపై హత్యాయత్నం సెక్షన్ల కింద కేసులు బనాయించి వారిని అరెస్టు చేసి జైలుకు పంపేందుకు ప్రయత్నించారు అయితే వారు ముందస్తు బెయిలు పొందడంతో కొంతవరకు ఉపశమనం కలిగింది. ఇటీవల మాచర్ల పట్టణంలో టీడీపీ కార్యకర్త ఎర్ల సురేష్‌కు చెందిన కారును వైసీపీ నాయకులు పెట్రోల్ పోసి తగలబెట్టారు. అయితే కారు తగలబెట్టించిన వైసీపీ నాయకులను వదిలేసి నిప్పుపెట్టిన ముగ్గురు కార్యకర్తలతో కేసు నమోదు చేసి వారికి కూడా స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపారు. ఎన్నికల ప్రచారానికి టీడీపీ ఎంపీ అభ్యర్థి సంబంధించిన ప్రచార వాహనం పట్టణంలోకి రాగా దానిని చుట్టుముట్టి అందులో వచ్చిన వారిని బయటకు తీయకుండా వాహనాన్ని కదలకుండా రెండు గంటలసేపు ఇబ్బందిలకు గురిచేశాడు.

ఖాకీలకే కళంకం..

వెల్దుర్తి ఎస్ఐ వంగ శ్రీహరి ఖాకీ డ్రస్సుకే కళంకం తెచ్చేదా వ్యవహరించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలే లక్ష్యంగా తప్పుడు కేసులతో వారిని వెంటాడి వేటాడారు. మాచర్ల నియోజకవర్గంలో అసలు పోలీసులు ఉన్నారా అనే సందేహం కలిగేలా వీరు వ్యవహరించారు. ఎస్ఐ శ్రీహరి వేధింపుల కారణంగా టీడీపీకి చెందిన మత్స్యకారుడు ఆత్మహత్యకు పాల్పడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా సంచలన సృష్టించిన గుల్లపాడు గ్రామంలో టీడీపీ నాయకుడు తోట చంద్రయ్యను వైసీపీ వర్గీయులు దారుణంగా హత్య చేస్తే వారిని వదిలేసి, టీడీపీ కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయించారు. కాటన్ సెర్చ్ పేరుతో టీడీపీ నాయకులు కార్యకర్తల ఇళ్లల్లో తనిఖీలు చేసి తప్పుడు కేసులతో భయభ్రాంతులకు గురిచేశారు అదేవిధంగా గొట్టిపాట్ల గ్రామంలో టీడీపీ నాయకులు ఊరు వదిలి వెళ్ళేలా వేధింపులకు పాల్పడ్డారు. చట్టాన్ని అతిక్రమించేలా వ్యవహరించిన ఇద్దరు సీఐలు, మరో ఎస్ఐపై బదిలీ వేటు వేయడం పోలీసు వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అయితే మాచర్ల నియోజకవర్గ ప్రజలు మాత్రం ఈ ముగ్గురు పోలీసుల బదిలీపై ఊపిరి పీల్చుకున్నారు.

ఒక వైపు ఎన్ఆర్ఐలు.. మరోవైపు టెకీలు

- భారీ సంఖ్యలో తరలిరానున్న ఓటర్లు
- రవాణ సదుపాయాలు ఏర్పాటు చేస్తున్న పార్టీల నేతలు
- ఈ దఫా ఎన్నికల్లో భారీ ఓటింగ్ శాతం ఖాయం

గుంటూరు, మే 8 (ఆంధ్రజ్యోతి): ఎప్పుడూ లేని విధంగా ఈసారి సార్వత్రిక ఎన్నికల్లో ఓటు వేసేందుకు రూ.లక్షలు ఖర్చు పెట్టి ఫ్లయిట్ టిక్కెట్‌లు బుకింగ్ చేసుకొని మరీ ఎన్ఆర్ఐలు వస్తున్నారు. ఇప్పటికే వారిలో కొంతమంది స్వస్థలాలకు చేరుకోగా శని, ఆదివారాల్లో మరింత ఎక్కువ సంఖ్యలో రానున్నారు. ముఖ్యంగా యూఎస్ఏ నుంచే 2 వేల మంది ఎన్ఆర్ఐలు తరలి వస్తున్నట్లు సమాచారం. సింగపూర్ నుంచి స్పెషల్ ఫ్లయిట్‌లో వందల సంఖ్యలో వస్తున్నారు. మరోవైపు హైదరాబాద్ నుంచి అయితే వేల సంఖ్యలోనే ఓటర్లు జిల్లాకు వచ్చేందుకు రవాణ సదుపాయాలు కూడా ఏర్పాటు చేసుకొన్నారు. అలానే బెంగళూరు, చెన్నై నగరాల్లో ఉద్యోగ, ఉపాధి, ఉన్నత చదువులు రీత్యా ఉంటున్న టెకీలు కుటుంబ సమేతంగా వచ్చేందుకు రైళ్లు, బస్సుల్లో టిక్కెట్‌లు బుకింగ్ చేసుకొన్నారు. ఎవరైతే టిక్కెట్‌లు బుకింగ్ చేసుకోలేక పోయారో వారి కోసం బస్సులు ఏర్పాటు చేసేందుకు కొంతమంది నేతలు బాధ్యతలు తీసుకొన్నట్లు సమాచారం.

ఉద్యోగ, ఉపాధి రీత్యా విదేశాలకు వెళ్లినా చాలామంది తమ మాతృ ప్రదేశం అభివృద్ధి చెందాలని కోరుకొంటున్నారు. అమరావతి రాజధానిని వైసీపీ ప్రభుత్వం గొంతు నులిమేసినప్పుడు విదేశాలు, జంట నగరాల్లో పెద్దఎత్తున నిరశన ప్రదర్శనలు కొనసాగించారు. అలానే మాజీ సీఎం, టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడుని స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్టు చేసినప్పుడు వందకు పైగా దేశాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. జంట నగరాల్లో అయితే శిబిరమే ఏర్పాటుచేసి వైసీపీకి వ్యతిరేకంగా ఉద్యమించారు. వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు తమకు ఎప్పుడు అవకాశం వస్తుందా అని అంతా ఎదురు చూశారు. ఇన్నాళ్లకు వారికి సార్వత్రిక ఎన్నికల్లో ఓటు అనే వజ్రాయుధం రూపంలో రావడంతో దానిని వినియోగించుకొ నేందుకు సంసిద్ధమయ్యారు.

కాగా తాత్కాలికంగా ఉద్యోగ, ఉపాధి రీత్యా హైదరాబాద్, బెంగళూరులో నివసిస్తున్న సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, ఇతర సాంకేతిక నిపుణులు, వారి కుటుంబ సభ్యుల ఓట్లు తొలగించేందుకు వైసీపీ నేతలు విశ్వప్రయత్నం చేశారు. తప్పుడు ఫారం-7లు పెట్టి ఈఆర్‌వోలపై ఒత్తిడి తీసుకొచ్చారు. వాటన్నింటిని ఇక్కడి ప్రతిపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు తిప్పికొట్టారు. ఓటు తొలగించినా ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన తర్వాత మరోసారి ఓటరు నమోదుకు దరఖాస్తు పెట్టించారు. కోడ్ అమల్లోకి వచ్చాక అధికారులు వైసీపీ నేతలకు అంటకాగడం తగ్గించి నిబంధనల ప్రకారం నిర్ణయాలు తీసుకొన్నారు. దీంతో చాలామంది ఓట్లు జాబితాల్లో పదిలంగా ఉన్నాయి. దాంతో ఆయా ఓటర్లంతా ఈ నెల 13వ తేదీన జిల్లాకు వచ్చేందుకు ఏర్పాట్లు చేసుకొన్నారు. ఆ రోజున ఎంత ఎండ ఉన్నా లెక్క చేయకుండా ఓటు వేస్తామని స్పష్టం చేస్తున్నారు.

చంద్రబాబు సీఎం అయితేనే రాష్ట్రాభివృద్ధి

- రాష్ట్రాన్ని మాఫియా కేంద్రంగా మార్చిన జగన్
- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో ఎంతో ప్రమాదం ..
- టీడీపీ తెలంగాణ ఉపాధ్యక్షురాలు కాట్రగడ్డ ప్రసూన

పొన్నూరుటౌన్, మే8: ఐదేళ్లుగా వైసీపీ పాలనలో రాష్ట్రం అన్ని రకాలుగా దిగజారిపోయిన ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు సీఎం కావాలని తెలంగాణ సెటిలర్స్ ఫోరం కన్వీనర్, తెలంగాణ టీడీపీ ఉపాధ్యక్షురాలు కాట్రగడ్డ ప్రసూన అన్నారు. కూటమి అభ్యర్థులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్, పెమ్మసాని చంద్రశేఖర్ల తరపున ప్రచారం కోసం సొంత ప్రాంతం పొన్నూరు వచ్చిన మాజీ ఎమ్మెల్యే ప్రసూన బుధవారం జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని ల్యాండ్, శ్యాండ్, గంజాయి, డ్రగ్స్‌కు మాఫియాగా మార్చారని ధ్వజమెత్తారు. తాను పొన్నూరు ప్రాంతంలో పుట్టి పెరిగానని అన్నారు. ఆచార్య ఎన్జీరంగా, యడ్లపాటి వెంకట్రావు లాంటి మహనీయుల సహచర్యంలో చిన్న వయస్సులోనే రాజకీయాలోకి అడుగు పెట్టినట్లు చెప్పారు. 22 ఏళ్లకే అతి చిన్న వయస్సులో ఎమ్మెల్యేగా ఎన్నికై రికార్డు సృష్టించినట్లు చెప్పారు. తనకు రాజకీయ ఓనమాలు దిద్దించిన పుట్టిగడ్డ ఆంధ్రప్రాంతం సమస్యలతో సతమతమవుతుంటే చూస్తూ ఊరుకోలేకపోయినట్లు చెప్పారు. అలాగే వంశపార్యపరంగా సంక్రమించిన భూములు జగన్ రెడ్డి తెచ్చిన ల్యాండ్ టైటలింగ్ యాక్ట్‌తో ప్రమాదంలో పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో నివశిస్తున్న సెటిలర్స్‌లలో ఈ చట్టంపై ఆందోళనలు ఉన్నాయన్నారు. పొన్నూరులో ధూళిపాళ్ళ కుటుంబానికి మంచి పేరు వుందన్నారు. అలాంటి నరేంద్ర కుమార్‌ను అక్రమ కేసులు పెట్టి ప్రభుత్వం వేధింపులకు గురి చేసిందని ఆరోపించారు. నరేంద్ర కుమార్‌ను గెలిపించుకొని పొన్నూరు ప్రగతిని బాటుల వేసుకోవాలని కాట్రగడ్డ ప్రసూన పిలుపునిచ్చారు.


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన

అమరావతి ద్రోహులకు తగిన గుణపాఠం చెప్పాలి

- 1604వ రోజుకు ఆందోళనలు ..


వెంకటపాలెం శిబిరంలో నినాదాలు చేస్తున్న మహిళలు

తుళ్లూరు మే 8: అమరావతి ద్రోహులకు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని రాజధానికి 33 వేల ఎకరాలు త్యాగం చేసిన రైతులు అన్నారు. బిల్డ్ అమరావతి సేవ్ ఆంధ్రప్రదేశ్ అటూ ధర్నా శిబిరాలు, ఇళ్ల వద్ద నుండి రైతులు రైతుకూలీలు , మహిళలు చేస్తున్న ఆందోళనలు నిరసన దీక్షలు బుధవారం నాటికి 1604వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. రాజధాని అమరావతికి ఒక్క రూపాయి తీసుకోకుండా తాము భూములు ఇస్తే, ఆ ప్రాంత రైతుల ప్రజల అభిప్రాయం తీసుకోకుండా జగన్‌రెడ్డి మూడు రాజధానులను ఎలా ప్రకటిస్తారని ప్రశ్నించారు. ప్రజలంటే లెక్కలేని ఈ ప్రభుత్వానికి ఈ ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని, వైసీపీకి ఓటు వేయవద్దని విజ్ఞప్తి చేశారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. దీపాలు వెలిగించి బిల్డ్ అమరావతి , జై ఆంధ్రప్రదేశ్ అంటూ నినాదాలు చేశారు.

మరొక్క రోజు గడువు ఇవ్వండి

- ఉద్యోగుల విజ్ఞాపనలను ఆర్‌వో దృష్టికి తీసుకువెళ్లిన పెమ్మసాని

గుంటూరు (కార్పొరేషన్), మే 8: ఉద్యోగులకు మరొక్క రోజు పోస్టల్ బ్యాలెట్‌కు గడువు పెంచాలని గుంటూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గుంటూరు నగరంలోని మహిళా కళాశాలలో ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాన్ని పెమ్మసాని బుధవారం పరిశీలించారు. పోలింగ్ జరుగుతున్న విధానాన్ని ఆయన పర్యవేక్షించారు. ఉద్యోగ ఓటర్లను కలుసుకొని పోలింగ్ విధానంపై ఏదైనా అభ్యంతరాలు ఉన్నాయా? అని అడిగితెలుసుకున్నారు. తొలిరోజు ఎదురైన సమస్యలపై ఓటర్లు వ్యక్తంచేసిన అభ్యంతరాలను ఈ సందర్భంగా ఉన్నతాధికారుల దృష్టికి పెమ్మసాని తీసుకువెళ్లారు. పార్లమెంట్ పరిధిలో పనిచేసే ఉద్యోగులకు, ఎక్కడ పనిచేస్తు అక్కడే ఓటువేయాలని నియమ నిబంధనలను సడలించి పార్లమెంటు పరిధిలోని ఏదైనా ప్రాంతంలో ఓటు వినియోగించుకునే అవకాశం కల్పించాలన్న ఉద్యోగుల విజ్ఞాపనలను పరిగణనలోకి తీసుకోవాలని ఈసందర్భంగా ఉన్నతా ధికారులకు ఆయన తెలిపారు. అలాగే పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ తొలిరోజు ఎదురైన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, పోలింగ్‌కు మరొక రోజు అదనంగా గడువు ఇవ్వాలని ఈ సందర్భంగా ఎన్నికల అధికారులను పెమ్మసాని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ షేక్ సజీల, కార్పొరేటర్లు పోతురాజు సమత, ఈరంటి వరప్రసాద్, వేములపల్లి శ్రీరాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఐటీఐలలో ప్రవేశానికి దరఖాస్తులు

తెనాలి అర్బన్, మే 8 : జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేట్ ఐటీఐలలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెనాలి ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్, కన్వీనర్ రావి చినవెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆగస్టు నుంచి ప్రారంభమయ్యే విద్యా సంవత్సరం కోసం మొదటి విడత ప్రవేశాలకు జూన్ 10 లోగా దరఖాస్తు చేయాలని చెప్పారు. ఐటిఐఏపీజీవోవి.ఇన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేయాలన్నారు. ప్రభుత్వ ఐటీఐ తెనాలి, గుంటూరులో ఏర్పాటు చేసిన నమోదు కేంద్రంలోనూ సర్టిఫికెట్లతో ఈ నెల 9 నుంచి సంప్రదించి నమోదు చేసుకోవచ్చన్నారు. సర్టిఫికెట్లు వెరిఫికేషన్ చేయించుకుని, అభ్యర్థులు జూన్ 18 నుంచి 26 లోగా జరిగే కౌన్సిలింగ్‌కు తెనాలి, గుంటూరు ఐటిఐలలో జరిగే కౌన్సిలింగ్‌కు హాజరు కావాలని కోరారు.

మందడం యువకుడు ఐఎఫ్ఎస్‌కు ఎంపిక

- తుమ్మల కృష్ణ చైతన్యకు జాతీయ స్థాయిలో 74వ ర్యాంకు


తుమ్మల కృష్ణచైతన్య

గుంటూరు(విద్య), మేడికొండూరు, మే8: జాతీయ స్థాయిలో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసిన ఫలితాల్లో జిల్లాకు చెందిన తుమ్మల కృష్ణచైతన్య సత్తాచాటారు. తుళ్లూరు మండలం, మందడం గ్రామానికి చెందిన తుమ్మల కృష్ణ చైతన్య ఇండియన్ ఫారెస్ట్ సర్వీసుకు ఎంపికయ్యారు. బుధవారం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ విడుదల చేసిన ఫలితాలలో 74వ ర్యాంక్ సాధించారు. దేశ వ్యాప్తంగా 147మంది ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధించగా కృష్ణ చైతన్య 74వ ర్యాంక్ సాధించారు. కృష్ణా జిల్లా విజయవాడకు చెందిన తుమ్మల రాజారావు, సుజాత దంపతుల కుమారుడు కృష్ణ చైతన్య ప్రస్తుతం రాష్ట్ర సచివాలయంలో పరిశ్రమలు, వాణిజ్య విభాగంలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

- విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.85
- నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	152, 161,172
చికెన్ విత్ స్కిన్	292.00
చికెన్ స్కిన్ లెస్	302.00

70,776 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, మే 8 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు బుధవారం 57,850 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా అందులో 70,776 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఐ వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 42,624 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ		
334	8500	18000
నెంబరు. 5	9000	14000
273	10500	14000
341	9000	17000
4884	9000	14000
సూపర్ 10	–	--
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	8000	20000
బ్యాడిగి	8500	16000
దేవనూరు డీలక్స్	9000	15000
తెల్లకాయలు	5000	11500

బాపట్ల వార్తలు

◆ బాపట్ల ◆ వేమూరు ◆ రేపల్లె



గుండ్రెడ్డి శివకు కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న వేగేశన నరేంద్రవర్మ

తెలుగుదేశంలో చేరిన జిఎస్సార్ బిల్డర్స్ అధినేత గుండ్రెడ్డిశివ

● శివ రాకతో ఆయన అనుచరులలో నూతన ఉత్సాహం

బాపట్ల, మే 8 : వైసీపీలో క్రియాశీలకంగా వ్యవహరించిన జిఎస్సార్ బిల్డర్స్ అండ్ డెవలపర్స్ అధినేత, సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు, యాజలి గ్రామ మాజీ సర్పంచ్ గుండ్రెడ్డి శివ తెలుగుదేశంపార్టీలో చేరారు. వైసీపీలో సముచిత స్థానం లభించకపోవటంతో తెలుగుదేశం పార్టీ నాయకత్వం పట్ల నమ్మకంతో పార్టీలో చేరుతున్నట్లు శివ తెలిపారు. బుధవారం వేగేశన ఫౌండేషన్ కార్యాలయంలో గుండ్రెడ్డి శివతోపాటు ఆయన అనుచరులకు టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. శివతోపాటు పెదకాపు ఇమ్మడిశెట్టి లక్ష్మయ్య, నాగయ్య, గోపి, పుప్పాల సాంబశివరావు, కిషోర్ తదితరులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నరేంద్రవర్మ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో గుండ్రెడ్డి శివ తెలుగుదేశం పార్టీలో చేరటం పట్ల చంద్రబాబునాయుడు, బాపట్ల టీడీపీ తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఇప్పటికే ఎంతోమంది నాయకులు వైసీపీ విధివిధానాలు నచ్చక టీడీపీలో చేరుతున్నట్లు తెలిపారు. మంచి సమాజం-రాష్ట్ర క్షేమం కోసం మేమంతా కలిసి పనిచేస్తామన్నారు. నీతికి, అవినీతికి, ధర్మం, అధర్మానికి జరుగుతున్న ఎన్నికల కురుక్షేత్రంలో విజయం తమదేనని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కర్లపాలెం జడ్పీటీసీ పిట్టు వేణుగోపాలరెడ్డి, మాజీ సర్పంచ్ కత్తి దానియేలు, ముప్పిరి రాజశేఖర్, మాజీ కౌన్సిలర్ చింతా కిషోర్, పార్టీ మండల అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు ఉన్నారు.

కూటమి అభ్యర్థుల విజయానికి నూరుబాషా సంఘం కృషి

● సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పీర్ మహ్మద్



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర నూరు బాషా సంఘం అధ్యక్షులు కె.పీర్ మహ్మద్

బాపట్ల, మే 8 : తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థుల విజయానికి నూరుబాషా సంఘం కృషి చేస్తుందని రాష్ట్ర నూరుబాషా సంఘం అధ్యక్షుడు కె.పీర్ మహ్మద్ తెలిపారు. కూటమి అభ్యర్థుల విజయం కోరుతూ చేపట్టిన పర్యటనలో భాగంగా బుధవారం బాపట్ల టీడీపీ కార్యాలయానికి విచ్చేసిన ఆయన సంఘ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబునాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మేనిఫెస్టోలో నూరుబాషాలకు బడ్జెట్‌లో 100 కోట్లు కేటాయించటం హర్షణీయమన్నారు. మైనార్టీల సంక్షేమ పథకాలలో నూరుబాషా, దూదేకులకు అన్నింటిలో అవకాశం కల్పించాలని నిర్ణయించారన్నారు. సంఘీయుల అభ్యున్నతికి పాటుపడే కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సంఘ నాయకులు నాగూర్, షఫీ, సిద్దయ్య, నాగరాజుపాలెం సర్పంచ్ మస్తాన్‌బీ, యాసీన్, బాషా, పెదమస్తాన్‌వలి, చిన్న మస్తాన్‌వలి, కాలేషావలి, ఇమామ్, మాబుసుభానీ తదితరులు పాల్గొన్నారు.

చీరాల గోవర్ధనరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలో భారీ చేరికలు



టీడీపీలో చేరుతున్న ఏ్రటవారిపాలెం సర్పంచ్ దంపతులు చీరాల వెంకటలక్ష్మీ, శ్రీనివాసరెడ్డి

కర్లపాలెం, మే 8 : ఏ్రటవారిపాలెం గ్రామానికి అవసరమైన పూర్తి సహాయ సహకారాలతోపాటు గ్రామాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తానని బాపట్ల నియోజకవర్గ ఉమ్మడి కూటమి అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ అన్నారు. మండలంలోని ఏ్రటవారిపాలెంలో మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చీరాల గోవర్ధనరెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు, గ్రామపెద్దలు సుమారు 50 మంది తెలుగుదేశం పార్టీలోకి రాగా టీడీపీ ఇన్‌చార్జి గరటయ్య, ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మలు వైసీపీనాయకులకు, గ్రామసర్పంచ్ చీరాల వెంకటలక్ష్మీ, శ్రీనివాసరెడ్డిలకు టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి సాదారంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన నాయకులందరు ఎమ్మెల్యే అభ్యర్థి నరేంద్రవర్మను, ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్‌లను భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. వీరిని గ్రామస్తులు దుశ్శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించి పూలజల్లులు కురిపించారు. ఈ కార్యక్రమంలో ఏపూరి భూపతిరావు, నక్కల వెంకటస్వామి, తె.దె.పా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థుల గెలుపు కోరుతూ సమావేశం

బాపట్ల, మే 8 : బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గంలో కూటమి అభ్యర్థుల విజయం కోరుతూ టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్ధనరెడ్డి, పార్లమెంట్ పరిశీలకులు బాచిన చెంచు గరటయ్య పలుప్రాంతాలలో బుధవారం ముఖ్యనాయకులతో సమావేశమయ్యారు. ఎన్నికలలో అనుసరించాల్సిన విధానాలు, ఓటింగ్ చేయించుకోవటం వంటి అంశాలు గురించి చర్చించారు. బాపట్ల పట్టణంలోని 24వ వార్డు నాయకులతో సమావేశమై ఎమ్మెల్యేగా వేగేశన నరేంద్రవర్మను, ఎంపీగా తెన్నేటి కృష్ణప్రసాద్‌లను గెలిపించుకోవాలని కోరారు. అదేవిధంగా కంకటపాలెం గ్రామంలో కూడా ముఖ్యనాయకులతో సమావేశమై అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మానం విజేత, విజయ్‌కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల వద్ద నిరంతరం నిఘా ఉంచాలి : ఎస్పీ

బాపట్ల,మే 8 : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రౌడీషీటర్లు, పాతనేరస్తులపై దృష్టి పెట్టాలని ఎస్పీ వకుల్ జిందాల్ పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయం నుంచి బుధవారం ఎస్పీ ఆయా నియోజకవర్గాల పోలీసు అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా పలు విషయాలు సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద నిరంతరం నిఘా ఉంచాలన్నారు. ఎన్నికల ముందు రోజు వరకు ప్రతి గ్రామంలో కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్‌లు నిర్వహించాలన్నారు. హోటల్స్ లాడ్జిలను తనిఖీ చేస్తూ అనుమానితులు ఉంటే తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రం వద్ద ఎవరైన ఎన్నికల ప్రక్రియకు ఆటంకం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా అవాంఛనీయ ఘటనలు జరిగితే సంబంధితాధికారులు బాధ్యులు అవుతారన్నారు.

చుండూరు పల్లి చెక్ పోస్ట్ వద్ద ఎస్పీ ఆకస్మిక తనిఖీలు



చెక్‌పోస్ట్ వద్ద తనిఖీలు చేస్తున్న ఎస్పీ వకుల్ జిందాల్

బాపట్ల, మే 8 : బాపట్ల మండలం చుండూరుపల్లి గ్రామ చెక్ పోస్టుల వద్ద ఎస్పీ వకుల్ జిందాల్ ఆకస్మిక తనిఖీలు చేశారు. నిరంతరం అప్రమత్తంగా వ్యవహరిస్తూ వాహనాల తనిఖీలు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. నిష్పక్షపాతంగా, నిబద్ధతతో విధులు నిర్వహించాలన్నారు. విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సార్వత్రిక ఎన్నికలలో ప్రజలను ప్రలోభాలకు గురిచేయటానికి వివిధ పార్టీల అభ్యర్థులు నగదు, మద్యం, ఇతర వస్తువులు వినియోగించే అవకాశం ఉందన్నారు. దానికి అనుగుణంగా సిబ్బంది చెక్‌పోస్టుల వద్ద అప్రమత్తంగా ఉండి తనిఖీలు చేయాలన్నారు. జిల్లాలో 18 చెక్‌పోస్టులు ఏర్పాటు చేయటం జరిగిందని, వాటిలో 9 బాపట్ల జిల్లా సరిహద్దులలో మరో 9 అంతర్గతంగా ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఆ ప్రాంతాలలో ఎస్ఎస్‌టి బృందాలు మూడు షిఫ్ట్‌లలో విధులు నిర్వహిస్తూ 24 గంటలు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఎన్నికల నియమావళిని దృష్టిలో పెట్టుకొని వాహన తనిఖీలు నిర్వహించే పోలీసులకు ప్రజలు సహకరించాలని ఎస్పీ సూచించారు.

దళిత ద్రోహి జగన్

● దళితుల ఓట్లతో గెలిచి వారిపైనే దాడులు

● మాజీ మంత్రి, కూటమి అభ్యర్థి ఆనందబాబు



అనంతవరంలో మాట్లాడుతున్న కూటమి అభ్యర్థి ఆనందబాబు

కొల్లూరు, మే 8 : క్రైస్తవం, బైబిల్‌ను అడ్డం పెట్టుకుని దళితుల ఓట్లతో గెలిచిన జగన్ తరువాత వారిపైనే దాడులు, దౌర్జన్యాలకు పాల్పడ్డాడని మాజీ మంత్రి, టీడీపీ కూటమి అభ్యర్థి నక్కా ఆనందబాబు ఆరోపించారు. మండలపరిధిలోని ఈపూరు, అనంతవరం, దోనేపూడి గ్రామాల్లో బుధవారం ఆనందబాబు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మూడు గ్రామాల్లోనూ ఆయనకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అడుగడుగునా ప్రజలు, మహిళలు భారీగా హాజరై ఆనందబాబుకు దిష్టి తీసి హారతులు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. భారీ జన సందోహం నడుమ ప్రచార రథంలో రోడ్‌షో ద్వారా ప్రజలకు అభివాదం చేస్తూ గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులను హత్య చేయడం, శిరోముండనం వంటి చర్యలతో వారిని శారీరకంగా, మానసికంగా హింసించారన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు 50 సంవత్సరాలకే రూ.4 వేలు పింఛన్ ఇంటికే అందజేస్తామన్నారు. జగన్ పాలనలో మచ్చుకైనా అభివృద్ధి లేదని, ఇక్కడ తనపై గెలిచిన వ్యక్తి అభివృద్ధి చేయకుండా ఆరు నెలల క్రితమే ప్రజలకు ముఖం చాటేసి మరోచోటకు వెళ్లాడన్నారు. నాయకుడిగా కాకుండా సేవకుడిగానే మీకు మళ్లీ సేవ చేసేందుకు తనను గెలిపించాలని కోరారు. ఆగిపోయిన అభివృద్ధిని మళ్లీ గాడిలో పెడతానని హామీ ఇచ్చారు. సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులైన తనకు, ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్‌కు సైకిల్‌గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. మూడు గ్రామాల్లోనూ ఆనందబాబుకు ప్రజలు పుష్పగుచ్ఛాలు అందజేసి గజమాలలతో ఘనంగా సత్కరించారు. ప్రచార కార్యక్రమాలలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త ఊసా రాజేష్, జిల్లా నాయకురాలు సోమరౌతు అనురాధ, టీడీపీ మండల అధ్యక్షుడు మైనేని మురళీకృష్ణ, మాజీ ఎంపీపీ డాక్టర్ కనగాల మధుసూదనప్రసాద్, యలవర్తి కోటేశ్వరరావు, ఎం.హరిబాబు, వెంకటేశ్వరరావు, మేకా దివాకర్, నాగళ్ల వెంకట కృష్ణారావు, కొడాలి నారాయణ, కొల్లూరు శ్రీధర్, రత్నబాబు, బూసి రాంబాబు, జిఎల్‌జి భగవాన్, వెనిగళ్ల మహేష్, నిమ్మగడ్డ అనిల్, కోగంటి హరిబాబు, సుంకర రాంబాబు, కాసరనేని మోహన్, గుమ్మడి శివ, గద్దె నాగేశ్వరరావు, జనసేన మం డల అధ్యక్షుడు బొందలపాటి చలమయ్య, టీడీపీ, జనసేన కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.



అనంతవరంలో ఆనందబాబుకు దిష్టితీసి హారతులు ఇస్తు న్న మహిళలు

ఓటమి భయంతోనే పారిపోయిన నాగార్జున



వెల్లటూరులో ఏకలవ్యుని విగ్రహానికి నమస్కరిస్తున్న మాజీ మంత్రి ఆనందబాబు

భట్టిప్రోలు, మే 8 : రాష్ట్ర ప్రజలు కూటమికే ఓటు వేసేందుకు కృతనిశ్చయంతో ఉన్నారని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు అన్నారు. మండలంలోని వెల్లటూరులో బుధవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆనందబాబుకు జనాలు నీరాజనం పలికారు. మహిళలు హారతులిస్తూ సాదరంగా స్వాగతం పలికారు. టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు అభిమానులు వేలాదిగా వెల్లటూరు తరలివచ్చి ఆనందబాబుకు సంఘీభావంగా రోడ్ షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో నాపై మూడు సార్లు పోటీ చేసిన నాగార్జున ఓటమి భయంతోనే మరో నియోజకవర్గానికి పారిపోయాడన్నారు. రాష్ట్ర మంత్రిగా నాగార్జున నియోజకవర్గానికి చేసిందేమీ లేదని అభివృద్ధికి ఆమడదూరంలో నియోజకవర్గాన్ని నిలపారని ఆయన చెప్పారు. ఎక్కడి నుంచో వేమూరు నియోజవర్గానికి వచ్చిన వ్యక్తి ని ఇక్కడ పోటీకి పెట్టారని, గుణపాఠం చెప్పి తిరిగి అక్కడికే పంపించాలని ఆనందబాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకటసుబ్బయ్య, జనసేన కన్వీనర్ ఊసా రాజేష్, మండల కన్వీనర్ వాకా శేషుబాబు, నాయకు లు మోటూరు పుణ్యశ్రీనివాసరావు, వాకా వెంకటనారాయణ, కాట్రగడ్డ నాగమల్లేశ్వరరావు, సాంబశివరావు, పోతార్లంక రాజేష్, క్రాప రవికుమార్, మోటూరు సాయి, వేములపల్లి జగన్నాధరావు, నూతక్కి దినకర్‌బాబు, వేములపల్లి రత్నగోపాల్, టీడీపీ ఎన్ఆర్ఐ విభాగ సభ్యులు పమిడిముక్కల మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధే టీడీపీ ధ్యేయం

● ఎన్డీయే కూటమికి మద్దతునివ్వాలి

● ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్

రేపల్లె, మే 8 : రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా టీడీపీ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అన్నారు. రేపల్లె మండలం పెనుమూడి, రుద్రవరం, మైనేనివారిపాలెం, కనగాలవారిపాలెం, బొబ్బర్లంక, పిరాట్లంక, చెన్నుపల్లివారిపాలెం, గంగడిపాలెం గ్రామాల్లో బుధవారం ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యే అనగానికి సంఘీభావం తెలిపి ప్రచారంలో పాల్గొన్నారు. మహిళలు హారతులు ఇస్తూ అనగానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్‌రెడ్డి ఐదేళ్ళ పాలనలో ప్రజలంతా అష్టకష్టాలు పడ్డారన్నారు. పథకాల పేరుతో ప్రజలను నట్టేటముంచారన్నారు. వైసీపీ పాలనలో దోచుకో దాచుకో అన్న చందాన వ్యవహరించారని, పేద, మధ్యతరగతి కుటుంబాలపై అధిక భారాన్ని మోపారన్నారు. రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను చేశారని, మూడు రాజధానుల పేరుతో ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టి ప్రజలను విడకొట్టారన్నారు. యువత ఉద్యోగ అవకాశాలు లేక పక్క రాష్ట్రాలకు వెళ్ళాల్సిన పరిస్థితి నెలకొందని, ఎన్డీయే కూటమి అధికారంలోకి వస్తే యువతకు ఉద్యోగావకాశాలతో పాటు ప్రజలకు సూపర్ సిక్స్ పథకాలను అందిస్తూ ప్రజా సంక్షేమ పాలనను అందిస్తామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సంవత్సరానికి మూడు గ్యాస్ సిలెండర్లు, ప్రతి మహిళలకు ప్రతి నెల రూ.1500 ఆర్థికసాయం అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు రేపల్లె రామాంజనేయులు, కల్యాణి యాడ్స్ డైరెక్టర్ కమతం సాంబశివరావు, యరగళ్ళ రఘు, మోర్ల అంజయ్య, తాతా ఏడుకొండలు, గూడపాటి శ్రీనివాసరావు, కొలసాని రాము, చిప్పల పార్థసారధి, కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు, మండలి బ్రహ్మేశ్వరరావు, జనసేన పార్టీ నాయకులు చిలకలపూడి పాపారావు, రేపల్లె జానకిరామయ్య పాల్గొన్నారు.



సైకిల్‌గుర్తుకే ఓటు వేయాలంటూ మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్



రుద్రవరం ప్రచారంలో ఎమ్మెల్యే అనగానికి హారతులు ఇస్తున్న మహిళలు



ఎమ్మెల్యే అనగానిని గజమాలతో సన్మానిస్తున్న గ్రామ టీడీపీ నాయకులు

పట్టణంలో జోరుగా వేగేశన ఎన్నికల ప్రచారం



వేగేశన నరేంద్రవర్మకు హారతులిస్తున్న మహిళలు

బాపట్ల, మే 8 : బాపట్ల నియోజకవర్గ టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ ఎన్నికల ప్రచారాన్ని రోజురోజుకు మరింత జోరుగా ప్రచారాన్ని పెంచారు. అందుకు తగ్గట్టుగానే ప్రజలు నుంచి మంచి మద్దతు లభిస్తున్నది. బాపట్ల పట్టణంలోని 15, 16, 20 వార్డులలో బుధవారం నరేంద్రవర్మ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ప్రాంతంలో అయితే ప్రచారం కోసం తిరిగే క్రమంలో సమస్యలను గుర్తించామో ఎమ్మెల్యేగా తిరిగి వచ్చి ఆ సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తానన్నారు. వృద్ధులకు రూ.4 వేల పెన్షన్‌తోపాటు దివ్యాంగులకు నెలకు రూ.6 వేల పెన్షన్, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, సంవత్సరానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలెండర్లు, రైతులకు ఏటా రూ.20 వేల పెట్టుబడి సాయంతోపాటు నిరుద్యోగ యువత కోసం 20 లక్షల ఉద్యోగాల కల్పన, లేని పక్షంలో రూ.3 వేల నిరుద్యోగ భృతి కల్పించేందుకు తెలుగుదేశం పార్టీ అన్ని ఏర్పాట్లను చేస్తుందన్నారు. ప్రజల జీవితాలలో సమూలమైన మార్పులు తెచ్చేందుకు జనసేన, బీజేపీ, టీడీపీ కూటమిగా ఏర్పడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



నరేంద్రవర్మ ప్రచారంలో అధిక సంఖ్యలో పాల్గొన్న వార్డుల ప్రజలు

ప్రతిగ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా

కర్లపాలెం, మే 8 : కర్లపాలెం మండలంలోని అన్ని గ్రామాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి చూపిస్తానని, ఎలాంటి అవినీతికి తావులేకుండా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో బాపట్లను రాష్ట్రంలో అగ్రగామిగా నిలబెడుతానని బాపట్ల అసెంబ్లీ ఉమ్మడి కూటమి అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ అన్నారు. కర్లపాలెంలో చీరాల గోవర్ధనరెడ్డిని చూడగానే ఏ్రటవారిపాలెం, కొత్తనందాయపాలెం, పాతనందాయపాలెం గ్రామప్రజలకు నూతన ఉత్సాహం వచ్చిందని, గోవర్ధనరెడ్డి టీడీపీలో చేరటం పార్టీ అభివృద్ధేకాకుండా కర్లపాలెంకు మంచి జరుగుతుందని నరేంద్రవర్మ స్పష్టం చేశారు. ఎమ్మెల్యేగా తనను ఎంపీగా తెన్నేటి కృష్ణప్రసాద్‌లను సైకిల్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. నరేంద్రవర్మ కర్లపాలెం సెంటర్‌లోకి ఎన్నికప్రచారానికి రాగానే ప్రజలు పూలజల్లులు కురిపించారు.కనకతప్పెట్లు, మేళతాళాలతో టీడీపీ శ్రేణులు ఆనందం వ్యక్తంచేశారు. నరేంద్రవర్మ ముందుగా కర్లపాలెంలోని అంబేద్కర్ విగ్రహానికి పార్టీశ్రేణులతో కలిసి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. కర్లపాలెంలో నరేంద్రవర్మకు మహిళలు, యువకులు, పెద్దలు,ప్రజలు పెద్దఎత్తున మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గరటయ్య, చీరాల గోవర్ధనరెడ్డి, చీరాల వెంకటలక్ష్మీ, మస్తాన్‌బీ, వసంతరెడ్డి, జడ్పీటీసీ వేణుగోపాలరెడ్డి, కుంచాల నాగిరెడ్డి, తంత్రి సురేష్, ఏపూరి భూపతిరావు, నక్కల వెంకటస్వామి, మండలంలోని పలుగ్రామాల టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కర్లపాలెం ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్ధనరెడ్డి



గూడవల్లి గ్రామంలో అనగాని గెలుపు కోసం ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తున్న సోదరి డాక్టర్ అనగాని కమల

అనగానికి అండగా నిలవండి : డాక్టర్ కమల

రేపల్లె, మే 8 : కూటమి ఆధ్వర్యంలోనే రాష్ట్రంలో ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని ఎమ్మెల్యే సోదరి డాక్టర్ అనగాని కమల అన్నారు. చెరుకుపల్లి మండలం గూడవల్లి గ్రామంలో ఎమ్మెల్యే అనగాని గెలుపు కోసం కుటుంబ సభ్యులతో కలిసి డాక్టర్ కమల బుధవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్‌రెడ్డి పాలన అంతా ధరల బాదుడు, విద్యావ్యవస్థను నాశనం చేశారన్నారు. ప్రజలు పునరాలోచించి ఎన్డీయే కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్‌కు అండగా నిలిచి అఖండ మెజారిటీతో గెలుపొందేలా కృషి చేయాలని కోరారు. అనంతరం గూడవల్లి గ్రామ టీడీపీ నాయకులు డాక్టర్ కమలను గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అనగాని కుటుంబ సభ్యులు భవిత, నాగలక్ష్మి, ఉదయశ్రీ, వర్ధిని, శివి, శ్రీలక్ష్మి, భార్గవి, తుమ్మల శాంతి, రాజేశ్వరి, మల్లేశ్వరి, హైమా, గోగినేని వసుధ, దండమూడి ధరణికుమార్, శివ, తదితరులు పాల్గొన్నారు.



ఆనందబాబు సమక్షంలో టీడీపీలో చేరిన మండూరు వైసీపీ కార్యకర్తలు

ఆనందబాబు సమక్షంలో టీడీపీలో చేరికలు

చుండూరు మే 8 : రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే టీడీపీతోనే సాధ్యమని అందుకనే వైసీపీని వీడి టీడీపీలో చేరుతున్నట్లు మండలంలోని యడ్లపల్లి చెరువులోకాలనీ, మండూరులోని గౌడకాలనీలకు చెందిన వైసీపీ కార్యకర్తలు తెలిపారు. ఆనందబాబు సమక్షంలో బుధవారం పార్టీ కండువాలు కప్పుకుని సుమారు 40 కుటుంబాలకు చెందిన వైసీపీ కార్యకర్తలు టీడీపీలో చేరారు.

కూటమి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించండి : కేసన

రేపల్లె, మే 8 : రానున్న ఎన్నికల్లో బీసీలు ఆర్థికంగా ఎదగాలంటే కూటమి అభ్యర్థులైన ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్, ఎంపీ అభ్యర్థి కృష్ణప్రసాద్‌లను అధిక మెజార్టీతో గెలుపొందించాలని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు అన్నారు. నిజాంపట్నం బొర్రావారిపాలెంలోని ఆయన స్వగృహంలో బుధవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం బీసీల రిజర్వేషన్లను 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించిందన్నారు. దాని వల్ల 16,800 రాజ్యాంగ పదవులను బీసీలు కోల్పోయారన్నారు. శాసనసభలో తీర్మానం చేసి తిరిగి రిజర్వేషన్లను పునరుద్ధరించాలన్నారు. గత ఐదేళ్ళుగా బీసీల అభివృద్ధి కోసం ఖర్చు చేయాల్సిన రూ.70 వేల కోట్లు దారి మళ్ళించి ఆదరణ పథకానికి వాడుకున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు అండగా నిలిచి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

ఎన్డీయే కూటమిని గెలిపించుకుందాం : పొన్నెగంటి

బాపట్ల, మే 8 : రాష్ట్రంలో ఎన్డీయే కూటమిని గెలిపించుకొని చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకుందామని మాదిగ దండోర వ్యవస్థాపక అధ్యక్షుడు పొన్నెగంటి రమేష్‌మాదిగ పిలుపునిచ్చారు. ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్ కార్యాలయం వద్ద బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో పోస్టర్‌లను ఆవిష్కరించి అక్కడ జరిగిన సమావేశంలో రమేష్ మాదిగ మాట్లాడుతూ కూటమిని గెలిపించుకుంటే ఎస్సీ వర్గీకరణ సాధించుకోవచ్చు అన్నారు. రాష్ట్రంలోని మాదిగకుల సంఘాల మద్దతు, మాదిగ దండోర మద్దతు కూటమికేనని చెప్పారు. ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విశ్రాంత ఐపీఎస్ అధికారి తెన్నేటి కృష్ణప్రసాద్‌ను, పార్లమెంట్‌లోని 7 అసెంబ్లీల అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో గుంటూరు జిల్లా మాదిగ దండోర ఎంఈఎఫ్ అధ్యక్షుడు యడ్లపల్లి అనీల్‌కుమార్, కాకర్లమూడి రమేష్‌మాదిగ, కొలకలూరు జాన్, మాసిపోగు అశోక్, సుద్దపల్లి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే ప్రజాసంక్షేమం సాధ్యం

పిట్టలవానిపాలెం, మే 8 : మహిళా అభివృద్ధి, యువత భవిష్యత్తు, ప్రజాసంక్షేమం, రైతుసాధికారిత తెలుగుదేశం పార్టీ ద్వారా సాధ్యమని తెలుగు మహిళా మండల అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరియానేట్ సోపాటి, టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జి జాలాది లోకరాజ్యుడు అన్నారు. మండలంలోని సంగుపాలెం గ్రామపంచాయతీలో బుధవారం ఇంటింటికి తిరిగి సూపర్‌సిక్స్ పథకాలు గురించి ఓటర్లకు వివరించి కరపత్రాలను అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలలో బాపట్ల నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మను, బాపట్ల పార్లమెంట్ కూటమి ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్‌లను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సంగుపాలెం గ్రామ టీడీపీ అధ్యక్షుడు కడియాల ప్రసాద్, గ్రామ టీడీపీ నాయకులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని ఆయా గ్రామపంచాయతీలలో కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను తక్షణమే రద్దు చేయాలి

అమృతలూరు, మే 8: ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌తో భూ యజమానులు, రైతులకు ఇబ్బందులని టీడీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం కార్యాలయ సిబ్బంది ఎవరూ అందుబాటులో లేకపోవడంతో వీఏఏకు వినతిపత్రం అందించారు. వినతిపత్రం అందించిన వారిలో యల వర్తి బ్రహ్మానందం, శరణుగిరి, బొంతా ఆంజనేయులు, పాము లపాటి వెంకటసుబ్బారావు, మాథ్యూస్, యలవర్తి శ్రీనివాసరావు, నార్లశ్రీను తదితరులు ఉన్నారు.

● చెరుకుపల్లి, మే 8 : ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో రైతులు పలు ఇబ్బందులు పడుతున్నారని టీడీపీ మండల అధ్యక్షుడు మల్లాది రామకృష్ణ అన్నారు. యాక్ట్‌ను రద్దు చేయాలని బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు దూళ్ళ సురేష్, బీజేపీ నాయకుడు కందుల చంద్రమౌళి, టీడీపీ నాయకులు మొహమాటం రా ధాకృష్ణమూర్తి, మొహమాటం పృథ్వీ, కందుల వెంకటేశ్వరరావు, దివి రాంబాబు, ఈవూరి దుర్గాప్రసాద్, వి.శ్రీనివాసరావు, శివారెడ్డి, వేము మోహన్ బాబు, మొగలిపువ్వు లక్ష్మణ్, ముత్తయ్య, సోమయ్య, గాదె సాంబయ్య ఉన్నారు.

అప్రమత్తంగా ఉండకపోతే చర్యలు తప్పవు : ఏవో

వేమూరు, మే 8 : ఎన్నికల నిర్వహణలో ప్రధాన భూమిక వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండకపోతే చర్యలు తప్పవని నియోజకవర్గ ఎన్నికల అధికారి వసంతరాయుడు అన్నారు. వేమూరులోని రోశయ్య మీటింగ్ హాలులో బుధవారం వేమూరు నియోజకవర్గ ఎన్నికల నిర్వహణపై సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల సామగ్రి పంపిణీ, స్వీకరణ కోసం కేటాయించిన అధికారులు, సిబ్బందికి ఎన్నికల అధికారి సూచనలు చేశారు. ప్రతి రూట్ ఆఫీసర్ సెక్టారు అధికారితో కలసి తమ పోలింగ్ స్టేషన్లను సందర్శించాలన్నారు. భట్టిప్రోలు విశ్వశాంతి పాఠశాలలో మరోసారి 10, 11 తేదీల్లో శిక్షణ నిర్వహిస్తామన్నారు. ప్రత్యేక కౌంటర్లు, సాధారణ కౌంటర్లకు కేటాయించిన అధికారుల విధులను వివరించారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ చేసే విధానంలో ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా ఎవరి విధులనువారే నిర్వహించాలన్నారు. వేమూరు తహసీల్దార్ కిరణ్ సిబ్బందికి ఎన్నికల నిర్వహణపై కొన్ని సూచనలను చేశారు.

మానవతకు మారుపేరు రెడ్‌క్రాస్ సొసైటీ : జేసీ

బాపట్ల, మే 8 : ప్రపంచవ్యాప్తంగా మానవాళికి రెడ్‌క్రాస్ అండగా నిలిచి మానవతకు మారుపేరుగా నిలిచిందని జాయింట్ కలెక్టర్ సీహెచ్ శ్రీధర్ అన్నారు. బాపట్ల రెడ్‌క్రాస్ కార్యాలయం వద్ద బుధవారం అంతర్జాతీయ రెడ్‌క్రాస్ దినోత్సవాన్ని జిల్లా ఛైర్మన్ బీఎస్ నారాయణభట్టు ఆధ్వర్యంలో నిర్వహించారు. హెన్రీడ్యూనాంట్ పటానికి పుష్పాంజలి ఘటించారు.

జన కేతనం
ఆంధ్రజ్యోతి
8
బాపట్ల జిల్లా వార్తలు
గురువారం 9 మే 2024



తీరంలో ఆధ్యాత్మిక శోభ

● ఎమ్మెల్యే అనగాని హయాంలో రూ.30కోట్లతో దేవాలయాలు, పుష్కరఘాట్లు, రహదారుల అభివృద్ధి

రేపల్లె, మే 8: తీరప్రాంతంలో గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ఆధ్యాత్మిక శోభకు పెద్దపీట వేశారు. నియోజకవర్గంలో పుష్కరాలను పురస్కరించుకుని రూ.60 కోట్లతో దేవాలయాల పునఃనిర్మాణం 500మీటర్ల భారీ పుష్కరఘాట్‌లకు సీసీ రహదారులు, విద్యుత్ అలంకరణ, ప్రహరీ నిర్మాణం, దేవాలయాల్లో వసతి భవనాలు, శిఖరాలు ఏర్పాటు, తాగునీరు, భక్తుల కోసం షెడ్లు ఏర్పాటు చేశారు. రేపల్లె నియోజకవర్గంలో పురాతన దేవాలయాలు ఎంతో ప్రాధాన్యం, చరిత్ర కలిగిన దేవాలయాలు ఉన్నాయి. గత పాలకులు ఎవరూ దేవాలయాలపై దృష్టి సారించిన దాఖలాలు లేవు. టీడీపీ ప్రభుత్వ హయాంలోనే వీటి అభివృద్ధికి ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారు. భక్తుల విన్నపాలను దృష్టిలో పెట్టుకుని నియోజకవర్గంలోని పురాతన దేవాలయాల అభివృద్ధికి ఎమ్మెల్యే అనగాని శ్రీకారం చుట్టారు. 2016లో జరిగిన కృష్ణా పుష్కరాలను 12రోజుల పాటు ఘనంగా నిర్వహించి నిత్యం కృష్ణా హారతులను ఏర్పాటు చేసి భక్తులకు శోభాయమానంగా ఏర్పాటుచేశారు. నిత్యం వేలాదిమందికి అన్నదానం ఏ ర్పాటుచేసి భక్తులకు అండగా నిలిచారు. రాత్రి వేళల్లో దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు చలువపందిళ్ళు ఏర్పాటు చేశారు.

తీరప్రాంతంలోని ప్రాశస్త్యం గల శైవక్షేత్రాల అభివృద్ధికి 2016లో కృష్ణా పుష్కరాల సందర్భంగా రేపల్లె నియోజకవర్గంలోని నదీ పరివాహక ప్రాంతంలో దక్షిణ కాశీగా పిలవబడుతున్న మోర్తోట ముక్తేశ్వరస్వామి ఆలయానికి రూ.17 లక్షలు, అరవ పల్లి బాలకోటేశ్వరస్వామికి రూ.10.50లక్షలు, సీసీ రహదారులకు రూ.15లక్షలు, పేటేరులోని ఆంజనేయస్వామి, చెన్నకేశవ స్వామి, భ్రమరాంబ మల్లేశ్వరస్వామి దేవాలయాలకు రూ.36 లక్షలు, పెనుమూడిలోని నాగేశ్వరస్వామి ఆలయం, సీతారామస్వామి ఆలయానికి రూ.33 లక్షలు, చోడాయపాలెంలో చౌడేశ్వరస్వామి పునఃనిర్మాణానికి రూ.40లక్షలు, నరసింహస్వామి ఆలయానికి రూ.ఆరు లక్షలు, ఇసుకపల్లిలోని భ్రమరాంబ చెన్నమల్లేశ్వరస్వామి ఆలయానికి రూ.అయిదు లక్షలు, వేపాళమ్మ పోతురాజు ఆలయానికి రూ.2.5 లక్షలు, చెరుకుపల్లి మండలం నూకాలమ్మ ఆలయంకు రూ.4.5 లక్షలు పుష్కరాల నిధుల్లో మంజూరు చేశారు.

పుష్కరఘాట్లు అభివృద్ధి...

పుష్కరాల సందర్భంగా రేపల్లె మండలంలోని పెనుమూడి పుష్కరఘాట్‌కు రూ.6.19 కోట్లతో 500 మీటర్ల ఘాట్‌ను అభివృద్ధి చేశారు. కరకట్ట నుంచి ఘాట్ లకు వెళ్ళేందుకు అంతర్గత సీసీ రహదారులు రూ.కోటితో నిర్మాణం చేశారు. పెనుమూడిలోని ఆర్‌సీ గెస్ట్ హౌస్ రూ.14 లక్షలు, రావి అనంతవరం రూ.7.50 లక్షలు, మోర్తోట రూ.48 లక్షలు, చెన్నుపల్లివారిపాలెం రూ.13 లక్షలు, గంగడిపాలెం రూ.13 లక్షలు, రాజుకాల్వ రూ.9లక్షలతో ఘాట్‌లను నిధులతో అభివృద్ధి చేశారు. పెనుమూడి లో ఏర్పాటు చేసే 500 మీటర్ల పుష్కరఘాట్ జిల్లాలోనే రెండవ అతి పెద్ద ఘాట్‌గా ఏర్పడనుంది. మోర్తోటలో రెండు పుష్కరఘాట్‌లను ఏర్పాటుచేసి భక్తుల సౌకర్యార్థం షెడ్లను ఏర్పాటుచేశారు. అరవపల్లి బాలకోటేశ్వరస్వామి దేవాలయం పునఃనిర్మాణం, ముఖమండపం, శిఖర ప్రతిష్ఠ, పెనుమూడి సీతారామస్వామి దేవాలయంలో ముఖమండపం, పెనుమూడి నాగేశ్వరస్వామి దేవాలయంలో ప్రహరీ, భ క్తులకు, కార్యాలయాలకు వసతి భవనం, మైనేనివారిపాలెంలో పుష్కరఘాట్, తెలుగుతల్లి విగ్రహం ఏర్పాటు, చోడాయపాలెంలో చౌడేశ్వర స్వామి దేవాలయాన్ని పునఃనిర్మాణానికి లక్షలాది రూపాయలు నిధులు మంజూరు చేశారు. పట్టణంలోని చెన్నమల్లేశ్వరస్వామి దేవాలయం, వేపాళమ్మ అమ్మవారి దేవాలయం, లక్షలాది రూపాయలతో ఎమ్మెల్యే అనగాని అభివృద్ధి చేశారు.


అరవపల్లి బాలకోటేశ్వరస్వామి శిఖరప్రతిష్ఠ చేస్తున్న ఎమ్మెల్యే అనగాని


పెనుమూడి నాగేశ్వరస్వామి దేవాలయంలో నూతనంగా నిర్మించిన వసతి భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్

ప్రగతికి చిహ్నాలు

● అభివృద్ధి చేసి చూపిన ఆనందబాబు

● రుణం తీర్చుకుంటామంటున్న ప్రజలు


వలివేరు దళితవాడలో నిర్మించిన వాటర్ ట్యాంక్


వలివేరు తుంగ భద్రపై నిర్మించిన వంతెన


చినగాదెలవర్రు-చినపరిమిని కలిపే రహదారి

చుండూరు, మే 8: గ్రామాల్లోని రోడ్ల రూపురేఖలను నాడు ఎమెల్యే, మంత్రిగా పనిచేసిన కాలంలో నక్కా ఆనందబాబు మార్చివేశారు. మండల గ్రామాలు అభివృద్ధికి చిరునామాలుగా మార్చారు. ఇక్కడి ప్రజలు ఆనందబాబు చేసిన అభివృద్ధి పనులు వారి జీవితాంతం గుర్తుంచుకుంటున్నారు. ఒక్కప్పుడు గుంతలు, గతుకులతో నిండిన రోడ్లు, వర్షం పడితే మోకాళ్ళ నీటిలో ఇబ్బందులు పడుతూ రాకపోకలు సాగించవలసి వచ్చిన మండల గ్రామాల్లోని రోడ్లను ఆనందబాబు రూపురేఖలను మార్చివేశాడు. చుండూరులో రూ.2కోట్ల నిధులతో గ్రామంలోని రోడ్లన్నీ సిమెంటు రోడ్లగా మార్చగా, పెదగాదెలవర్రులో మచ్చుకైనా మట్టిరోడ్డు కనిపించదు. ఇక్కడ శ్మశానానికి పోయే రోడ్డు కూడా సిమెంటు రోడ్డుగా మారిపోయింది. రూ.3కోట్లకు పైగా వ్యయంతో గ్రామం రూపురేఖలను మార్చివేశారు. మేజర్ గ్రామ పంచాయితీ మోదుకూరులో రూ.2.50 కోట్లతో సిమెంటు రోడ్లు, వాటర్ ట్యాంక్ నిర్మించారు. వలివేరులో సుమారు రూ.9కోట్లతో దళితవాడలో వాటర్ ట్యాంక్, తుంగభద్ర కాల్వపై వంతెన నిర్మాణం, గ్రామంలో సిమెంటు రోడ్ల నిర్మాణం, గ్రామం గుండా వెళ్ళే ప్రధాన రహదారి ఏడీ రోడ్డు నిర్మాణంతో గ్రామ సుందర నిర్మాణానికి తోడ్పడ్డారు. యడ్లపల్లిలో వివిధ కాలనీల్లో గృహనిర్మాణాలు, రోడ్లు, ఇతర అభివృద్ధి పనులకు రూ.12కోట్లపైగా నిధులను వెచ్చించారు. వేటపాలెంలో ఆనందబాబు మంత్రి ఉన్న సమయంలో గ్రామానికి పట్టణ సొగసులు అద్దారు. ఇక్కడ రూ.4కోట్లతో పూర్తిగా గ్రామంతా సిమెంట్లు రోడ్లు, కమ్యూనిటీ భవన నిర్మాణానికి తోడ్పాటును అందించారు. చినగాదెలవర్రు, కె.ఎస్‌పల్లి, కారుమూరు వారిపాలెం, తొట్టెంపూడి గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనుల కింద రూ.20 కోట్లు వెచ్చించారు. దుండిపాలెం మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీకి అనుకూలమైన గ్రామం. అయినా ఆనందబాబు పార్టీల వివక్షత చూడకుండా ఈ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నిలిపారు. సుమారు రూ.3కోట్లతో ఇక్కడ అభివృద్ధి పనులు చేశారు. ఈ గ్రామంలోని ప్రధాన రహదారి వర్షం వస్తే చెరువును తలపిస్తూ ఉంటుంది. 20సంవత్సరాలు ఆ రోడ్డు నిర్మాణం కాంగ్రెస్ పార్టీ ముందుకు రాలేదు. అయినా ఆనందబాబు ఆ రోడ్డు నిర్మాణం చేపట్టి గ్రామస్తుల ఆదరణ పొందారు. ఈ విధంగా మండలంలోని 18 గ్రామాలు ఆనందబాబు మంత్రి, ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఎన్ఆర్‌జీఎస్ 13, 14ఆర్థిక సంఘం నిధులను, ఎంపీ ఎమ్మెల్యే నిధులను సమర్థంగా వినియోగించుకుని మండల గ్రామాలను పట్టణాలను తలపించే విధంగా రూపు రేఖలను మార్చారు. మళ్లీ ఆనందబాబు విజయాన్ని మండల ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

సంకల్ప బలం

● పెద్దఎత్తున మద్దతు కూడగడుతున్న వేగేశన నరేంద్రవర్మ

● రోజురోజుకు పెరుగుతున్న ఆదరణ

బాపట్ల, మే 8: నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ పెద్దఎత్తున మద్దతు కూడగడుతున్నారు. బాపట్ల పట్టణ, మండలంతోపాటు కర్లపాలెం, పిట్టలవానిపాలెం మండలాలలు నుంచి వేలాది మంది కార్యకర్తలతోపాటు వందలాది మంది ముఖ్య నాయకులు నరేంద్రవర్మ నాయకత్వంపై నమ్మకంతో పార్టీలో చేరుతున్నారు. బాపట్ల తెలుగుదేశంపార్టీ కార్యాలయం రోజు ప్రజల ఆదరణతో కిటకిటలాడుతోంది. కూటమి అభ్యర్థుల విజయం తథ్యమని పలువురు భరోసానిస్తున్నారు. ఇప్పటి వరకు వైసీపీలో క్రియాశీలకంగా వ్యవహరించిన నాయకులు, ముఖ్యనాయకులు, వారి అనుచరులు మొత్తం నరేంద్రవర్మ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారు. అన్నివర్గాల ప్రజల రాకతో విజయం నరేంద్రవర్మదేనని ధీమా వ్యక్తం చేస్తున్నారు. నరేంద్రవర్మ చేసే కార్యక్రమాలు, సేవలు పట్ల ఆకర్షితులై కొందరు, బాపట్ల భవిష్యత్తు ఆయనతోనే సాధ్యమని మరికొందరు, అన్నిరంగాలలో నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశంపార్టీ అధికారంలోకి రావాలని అనేకమంది టీడీపీవైపు మొగ్గు చూపుతున్నారు. దీంతో టీడీపీ శిబిరం కళకళలాడుతోంది. ప్రజల అభిమానాన్ని చూసి నరేంద్రవర్మ రెట్టింపు ఉత్సాహంతో ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. నరేంద్రవర్మ ప్రచారానికి తట్టుకోలేక వైసీపీనాయకులు డీలా పడిపోయారు. ఎక్కడ చూచిన పసుపుజెండాలు, ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పడుతూ విజయ సంకేతం చూపిస్తూ నినాదాలు చేస్తున్నారు. ఎన్నికల తేది దగ్గర పడటం అభ్యర్థుల ప్రచారాలు చివరి దశకు చేరుకుంటున్నప్పటికి ప్రచారజోరు మాత్రం ఎక్కడ తగ్గటంలేదు. నరేంద్రవర్మకు జనసేన, బీజేపీనాయకులు కూడా కలిసి వచ్చి ప్రచారం చేయటం వార్డులు, వాడలలో మద్దతు కూడగట్టటం జరుగుతోంది. బలమైన సంకల్పంతో రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తూ ఈ పర్యాయం బాపట్ల గడ్డపై తెలుగుదేశం జెండా రెపరెపలాడుతుందని భరోసానిస్తున్నారు.


ఎన్నికల ప్రచారంలో ప్రసంగిస్తున్న టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ


వేగేశన నరేంద్రవర్మ ఎన్నికల ప్రచారానికి బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

బాపట్ల ప్యాడిసన్‌పేటలో ప్రచారం నిర్వహిస్తున్న తెన్నేటి శిరీషాకుమారి, వేగేశన హరికుమారి



ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

● జిల్లా ఎన్నికల అధికారి రంజిత్‌బాషా ఆదేశాలు

బాపట్ల, మే 8: సార్వత్రిక ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించడానికి అధికారులంతా సిద్ధం కావాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్‌బాషా తెలిపారు. వివిధ విభాగాల నోడల్ అధికారులతో కలెక్టరేట్‌లో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలు సమీపిస్తున్నందున ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీలు పటిష్టంగా పనిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. తనిఖీ చేసే ప్రాంతాలను ఎప్పటికప్పుడు మార్చాలని ఆదేశించారు. నగదు, మద్యం, ఆభరణాలు వంటి బహుమతులు, ఇతర వస్తువులను పంపిణీని అడ్డుకోవాలన్నారు. ఓటరు గుర్తింపు కార్డులను ఓటరు చిరునామాలకు పంపామన్నారు. 12న ఉదయాన్నే ఆయా నియోజకవర్గాల్లోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద పోలింగ్ సిబ్బంది రిపోర్ట్ చేయాలన్నారు. పోలింగ్ సిబ్బంది, సూక్ష్మ పరిశీలకులు కలిసి పోలింగ్ కేంద్రానికి వెళ్లేవిధంగా పర్యవేక్షించాలన్నారు. పోలింగ్ యంత్రాలు, సామగ్రి తరలించడానికి ఆర్టీసీ బస్సులు సిద్ధం చేసుకోవాలన్నారు. సెక్టార్ ఆఫీసర్లు, ఎస్ఎస్‌టీ టీమ్‌లు ప్రయాణించే ప్రతి వాహనానికి జీపీఎస్ ట్రాకింగ్ చేయాలని తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్‌కాస్టింగ్, వీడియోగ్రఫి తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సమావేశంలో డీఆర్వో సి.హెచ్.సత్తిబాబు, అదనపు ఎస్పీ విఠలేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




నోడల్ అధికారులతో సమావేశమైన జిల్లా ఎన్నికల అధికారి పి.రంజిత్‌బాషా

పతుల కోసం సతులు

● బాపట్లలో కదిలిన మహిళా దండు


ఎస్టీ కాలనీలో ప్రచారం చేస్తున్న తెన్నేటి రష్మి

బాపట్ల, మే 8: పతుల విజయం కోసం సతులు ఎన్నికల రంగంలోకి అడుగుపెట్టారు. పెద్దసంఖ్యలో మహిళలతో కలిసి ప్రచారాలు చేపట్టారు. బుధవారం బాపట్లలో కూటమి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు భార్యలతో పాటు కుటుంబసభ్యులు కూడా ప్రచారం పాల్గొన్నారు. కూటమి ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్ భార్య శిరీషాకుమారి, ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ భార్య వేగేశన హరికుమారిలు కలిసికట్టుగా పట్టణంలోని 10వ వార్డు ప్యాడిసన్‌పేట, ఆంధ్రకేసరి నగర్‌లో ప్రచారం నిర్వహించారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ,ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. వీరి ప్రచారంలో పెద్దసంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. దీంతో ప్యాడిసన్‌పేట మొత్తం పసుపుమయంగా మారింది. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వేమవరపు విజయ్‌కుమార్, నాయకులు వేమవరపు సుజాత, గుడిపాటి సుజాత, నన్నం రమ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

కూటమితోనే గిరిజన సంక్షేమం: తెన్నేటి రష్మి

గిరిజన కుటుంబాలు ఆర్థికంగా ఉన్నతస్థితికి రావాలంటే కూటమి అభ్యర్థుల విజయంతోనే సాధ్యమని ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్ కుమార్తె తెన్నేటి రష్మి తెలిపారు. మండలంలోని కృపానగర్, మహాత్మాజీపురం, యానాదికాలనీల్లో బుధవారం ఆమె ఎస్టీ నాయకులతో కలిసి ప్రచారం చేశారు. యానాది మహిళలకు చేతివృత్తులపై శిక్షణ ఇప్పించి రుణాలు మంజూరు చేసి, ఆర్థికంగా బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు. చదువులు మధ్యలో ఆపేసిన వారికి చదువులు చెప్పించడం, చదువుకున్న వారికి శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించటంతోపాటు స్వయం ఉపాధి ఏర్పాట్లు చేస్తామన్నారు. యానాది, మత్స్యకార కార్పొరేషన్ల ద్వారా అర్హులైన ప్రతిఒక్కరికి వాహనాలు, వలలు, ఐస్ బాక్స్‌లు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యానాది హక్కుల పోరాటసమితి రాష్ట్రాధ్యక్షుడు తిరువీధుల శంకరప్రసాద్, అనంతమోహన్, చేవూరి శ్రీను, జంపని సాంబయ్య, నంబూరి సాంబయ్య, గంధళ్ళ పద్మ, తుపాకుల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అరాచక పాలనకు చరమగీతం పాడాలి

● మంగళగిరి చేనేతకు గుర్తింపు కోసం లోకేశ్ తపన

● లోకేశ్ తరపున నియోజకవర్గ ప్రచారంలో నారా బ్రాహ్మిణి

మంగళగిరి, మే 8: ఓటు ద్వారా ఐదేళ్ల అరాచక పాలనకు చరమగీతం పాడాలని మంగళగిరి టీడీపీ అభ్యర్థి నారా లోకేశ్ సతీమణి బ్రాహ్మణి పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఆమె విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పాతమంగళగిరిలోని మునసుబుగారి రైస్‌మిల్లులో చేనేతల ఆత్మీయ సమావేశంలో ప్రసంగించారు. అధికారంలోకి రాగానే మంగళగిరిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామన్న వాగ్దానానికి కట్టుబడి పనిచేస్తామన్నారు. మంగళగిరి చేనేతకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావాలని లోకేశ్ ఎంతగానో తపిస్తున్నారన్నారు. ఇటీవల ప్రధాని నరేంద్రమోదీని మంగళగిరి చేనేత శాలువాతో సత్కరించడం వెనుక లోకేశ్ మనోగతమిదేనన్నారు. గుంటూరు లోక్‌సభ కూటమి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని సతీమణి శ్రీరత్న మాట్లాడుతూ అరాచక ప్రభుత్వాన్ని సాగనంపడానికి ప్రజలకు దక్కిన అవకాశం మే 13వ తేదీ అన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. అధికారం ఉన్నా లేకున్నా ప్రజలకు సేవ చేసేవాడే నిజమైన నాయకుడని, ఆ లక్షణాలు తనలో ఉన్నాయని లోకేశ్ నిరూపించుకున్నారన్నారు. ఎమ్మెల్సీ పంచుమర్తి అనూరాధ మాట్లాడుతూ ప్రజలిచ్చిన అధికారాన్ని రాష్ట్రం సర్వనాశనానికి వినియోగించిన జగన్‌ను ప్రజలు ఓడించాలన్నారు. అంతకుముందు బ్రాహ్మణి, శ్రీరత్న, అనూరాధ దుగ్గిరాల మండలం ఈమని పంచాయతీ నల్లమేకలవారిపాలెంలోని గోపయ్యస్వామి సమేత లక్ష్మీ తిరుపతమ్మ తల్లి ఆలయం, శ్రీకృష్ణుడు, నాగేంద్రస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలలు చేశారు. అనంతరం పాతమంగళగిరిలోని అనీషా ఖాదిరి దర్గాలో బ్రాహ్మణి ఛాదర్ సమర్పించారు. ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు, బాప్టిస్టుపేట చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమాల్లో పద్మశాలీయ సంఘ ప్రముఖులు, టీడీపీ నాయకులు గుంటి నాగరాజు, ఆకురాతి నాగేంద్రం, జొన్నాదుల బాలకృష్ణ, మునగాల శ్రీనివాసరావు, మంద్రు రాము, తమ్మిశెట్టి జానకీదేవి, నందం అబద్దయ్య, వింజమూరి ఆషాబాల, ఉద్దంటి గాంధీ, ఉద్దంటి పద్మావతి, అవ్వారు కృష్ణారావు, ఊట్ల శ్రీమన్నారాయణ, మహమ్మద్ ఇబ్రహీం, షేక్ సుభానీ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో ప్రసంగిస్తున్న బ్రాహ్మణి

Format C-1
(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases
(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of2011 (Public Interest Foundation & Ors Vs. Union of India &Anr.)

Name and address of candidate : **GOTTIPATI RAVI KUMAR, D.No :- 14-62-1, pothurajugandi, Addanki townm, Bapatla(Dt), AP-523201**
Name of political party : **TELUGU DESAM PARTY**
(Independent candidates should write "Independent " here)
Name of Election : **2014 - General Election.**
*Name of Constituency : **105 - Addanki Assembly Constituency.**

I GOTTIPATI RAVI KUMAR (name of candidate). a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents :

(A) Pending criminal cases:

Sl. No.	Name of Court	Case No. and Dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1.	**Adl Junior Civil Judge Court, Addanki**	Crime No: 279/2023 U/s. 188, 143, 341, 290 r/w 149 IPC Dated on 16-09-2023	Under investigation	U/s 188,143,341,290 r/w 149 IPC. This is a case of unlawful assembly obstructing the public place and commits a public nuisance that was occurred on 16-09-2023 at 18.45 hrs at RTC bus stand Addanki town and Mandal and it is reported in the police station on the same day at 19.30 hrs by the complainant K.Vivek Kumar HC 10. 73 of Addanki PS and reported that in view of TDP party sympathizers give slogans gainst the government and conducting rally about the TDP party state president Sri. Nara Chandra Babu Naidu arrested at Nadhyala in skill development case and sent him to Judicial remand in Rajahmundry central jail on 16-09-2023. Due to that TDP party sympathizers were gathering came across that place. They have obstructed the road and disruption of public transport at that place Gottipati Ravi Kumar, MLA, Addanki (A 1) and 24 others were gathering across the place. Without any permission they are trying to conduct a rally then the complainant lodged a report for taking necessary action.
2.	**III[rd] ADDL Junior Civil Judge Court, Ongole**	Cr.No: 651/2023 Ongole Taluka, PS dated : 12-09-2023	Under Investigation	u/s 341 ,353 r/w 149 IPC occurred on 12-09-2023 at20.00 hrs at Brindavan Function Hall, Ongole and reported in the PS on 12-09-2023 at 23.30 hrs by complainant K. Ankamma SI of Ongole Taluka PS and his staff doing duty at that time Gottipati Ravi Kumar, MLA, Addanki (A 1)and 44 others belongs to TDP organized a meeting of activists and held an unauthorized rally, obstructing the traffic and use criminal force to the complainant from discharge of his duty with common object.
3.	**Adl junior Civil Judge Court, Addanki**	Cr.No : 274/2023, CC.no: 814/2003 28-12-2023	Summons stage	U/s 341 ,143, 290, r/W 149 IPC. Occurred on 11-09-2023 at 10.00 hrs at bungalow road, Addanki town. The TDP leader Ex-CM Sri Nara Chandrababu Naidu garu arrested by CID Police in Skill Development Case. The TDP announced state wide Dharna program. The accused (A1) Gottipati Ravi kum.ar and eight other members to prevent and toward incidents while they were conducting dharna at bungalow road. The Addanki police registered a case in crime no: 27 4/2023 dated: 11-09- 2023.
4.	**Addl Junior Civil Judge Gannavaram**	Crime No : 469/2023 dated: 09-09-2023	Under Investigation Ion Pending	u/s 151 cr.P.C occurred on 09.09.2023 at 16.00 hrs at Savarigudem Junction Kesarapalli Village Gannavaram Mandal and reported on 09.09.2023 at 16.30 hrs by the Complainant Sri E. Sathyanarayana SI of Police Gannavaram PS he was conducted patrolling along with his staff at Savarigudem Junction as per the instructions of the superior officers in view to prevent the commission to Cognizable offences the MLAs of TDP followed by the arrest of their leader and former chief Minister of AP Sri. N. Chandra Babu Naidu at Nadhyala District. There is a possibility of blocking the roads and create any cognizable offence while they agitate against the arrest of their leaders Gottipati Ravi Kumar, MLA, Addanki shown as A3 and others who were the MLAs of TDP Party who were paling to protest the arrest of their leader. Then as preventive measure he has taken them in to custody and arrested them u/s 151 CR.P.C and the Case is under investigation.
5.	**III[rd] Adl Junior Civil Court, Ongole**	Crime No : 863/2021 dated : 11-11-2021	Under Investigation	u/s 143,341,269,270,188 r/w 149 IPC section 3 of APEDCRA 2020, sectionion 32of AP Police Act. Occurred on 11.11 .2021 at 20.15 hrs at Maddiralapadu village NG Padu Mandal and reported in the PS on 11 .11 .2021 at 21.00 hrs by the complainants Sri. S V Ravindra Reddy SI of police Ongole Taluka PS wherein he attending bundobust on the event of Nyayastanam to Devastanam Mahapadayatra, Amaravathi JAC and noted the accused Gottipati Ravi Kumar, MLA, Addanki shown as A6 and others violated the conditions imposed by the Hon'ble High Court of AP, DGP of AP and organized rally and gathered around two thousand people as against permeation strength of 157 members caused abstraction to public and vehicular traffic and also participated in rally without wearing mask and caused spread of COVID - 19 disease and further violated AP Police act rules and on that the complainant drafted police proceedings to the occurrence. Case is under investigation.
6.	**III[rd] Addl Junior Civil Judge Court, Ongole**	Crime No: 864/2021 Talika PS, Ongole Dated :11-11-2021	Under investigation	U/S 143,341 ,269,270,188 r/w 149 IPC section 3 of APEDCRA 2020, section 32of AP Police Act occurred on 11 .11 .2021 at 21.15 hrs at NTR Statue Center, Throvagunta Village, Ongole Mandal and reported in the PS on 11 .11.2021 at 22.00 hrs by the complainant Sri S V Ravindra Reddy SI of Police Ongole Ta luka PS wherein he attending bundobust on the event of Nyayastanam to Devastanam Maha Padayatra Amaravathi JAC and noted the accused Gottipati Ravi Kumar, MLA, Addanki shown as accused (A6) and others violated the conditions imposed by the Hon'ble High Court of AP, DGP of AP and organized rally and gathered around two thousand people as against permeation strength of 157 members caused abstraction to public and vehicular traffic and also participated in rally without wearing mask and caused spread of COVID - 19 disease and further violated AP Police act rules and on that the complainant drafted police proceedings to the occurrence. Case is under Investigation.
7.	**Spl Excaise magistrat Court, Ongole**	224/2021 NG Padu PS Dated 10-11-2021	This case was Charged on 13-01-2024 and awaited CC no.	u/s 341,269,270,290 R/W149 IPC 32 PA-1861 This is a case of violation of model code of conduct MPTC local body elections that occurred on 10-11-2021 2021 at 15.30 hrs near Ommevaram cross road and reported on the same cross road and reported on the same day at 23.30 hrs by the complainant M.Anajali, returning officer, MPDO of NG Padu Mandal. Gottipati Ravi Kumar, MLA, Addanki shown as accused A 1 and 5 others who are participating in Padayatra Nyayasthanam to Devastanam and wrongfully restrained, model code of conduct area in Ommevaram cross road, whoever negligently to spread infection of disease dangerous to human life and stopped the traffic and create public nuisance with an unlawful assembly and conducting a meeting along with their party flags and slogans, did not take any COVID precautions at Rani Gangaiah cold storage and disobeying orders and violating the conditions of any license granted by the concerned authorities. Later the complainant came to PS and gave report necessary action. After proper investigation on 21-12- 2023, 41 (A), CRPC notice served to the accused and case was charged on 13-01-2024 and awaited CC no.
8.	**Addl Junior Civil Judge Court Mangalagiri**	Crime No. 924/2021 dated. 17-09-2021	Under Investigation	U/s 143,341,188,269,270 r/w 149 IPC of Tadepalli PS. occurred on 17.09.2021 at 18.00 hrs at DGPOffice Tadepalli and reported on the same day at 19.30 hrs by the complainant Sri. Bussa Madhusudhana Rao ASI Tadepalli in which he is working in Police head quarters, when he is on duty TDPparty people Devineni Uma and others Gottipati Ravi Kumar shown as accused A8 and others came to the main gate and tried to enter in to DGP Office without any permission sat in front of the gate and givenslogans against DGP sir and against government and violated the promulgated orders of government and violated COVID rules.
9.	**Special Court Judge Per Trail Of Cases relating to MPs and MLAs at Vijayawada**	Cr.No: 88/2015 CC No.8/2016 AMM Court Addanki Dated 02-01-2016 same was later transferred Special Court Judge Per Trail Of Cases relating to MPs and MLAs at Vijayawada and renumbered as CC no: 69/2018	The CC is Posted Arguments call on 28-03-2024	U/s 143,341, 188 r/w 149 IPC, Dated: 12-10-2015 at 11:30 am hrs YSRCP, Addanki MLA Gottipati Ravi kumar MLA, Kakani Govardhan and MLA P.Anil Kumar Yadav were done rasta Rocco at NH16 at Tammavaram Junction and caused inconvenience to public and public transport vehicles.

(B) Details about cases of conviction for criminal offences

Sl.No	Name of court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	Maximum Punishment Imposed
1	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE
2	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE
3	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE

*In the case of election of Council of States or election to Legislative Council by MLAS, mention the election concerned in place of name of constituency

Sd/- **GOTTIPATI RAVI KUMAR,**
MLA Contesting candidate, 105- Addanki Assembly Constituency (AP)

కొరిశపాడు ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేస్తాం

టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి

మేదరమెట్ల, మే 8 : సాగునీటి ప్రాజెక్టులపై వైసీపీ పూర్తి నిర్లక్ష్యం వహించిందని, టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే యర్రం చినపోలిరెడ్డి కొరిశపాడు ఎత్తిపోతల పథకం కింద భూములు కోల్పోయిన రైతులకు పరిహారం ఇప్పించి పనులు పూర్తి చేసి రైతులకు అంకితం చేస్తామని టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. బుధవారం కొరిశపాడు మండలంలోని రాచపూడి, కొరిశపాడులో రవికుమార్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నిత్యావసర ధరలు కొండెక్కి కూర్చున్నాయన్నారు. దీంతో పేదలు నిరుపేదలుగా మారారన్నారు. పేదలను ధనికులను చేయాలన్నదే చంద్రబాబు లక్ష్యం అని అన్నారు.

తిమ్మనపాలెంకు చెందిన దాసరి అంజయ్య, ఆదెయ్య, తాటిపర్తి అశోక్, పాలపర్తి మోషే, ఏసోబు, అన్నంగి జాలయ్య, ఆరె ప్రసాద్, సాధినేని కృష్ణ, ఆరె ప్రసాద్, పవన్‌బాబు, విజయ, ఉప్పుటూరి జగదీష్, చెరుకూరి నరేంద్ర, తురకపల్లి రాజేష్, సుబ్బారావు తదితరులు బుధవారం ముప్పవరం వద్ద టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే గొట్టిపాటి సమక్షంలో టీడీపీలో చేరారు.


కొరిశపాడులో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే గొట్టిపాటి

నిరుద్యోగులకు అన్యాయం

మామిళ్లపల్లిలో హర్షవర్ధన్ ప్రచారం

సంతమాగులూరు, మే 8 : కొత్త పరిశ్రమలను ఏర్పాటు చేయకుండా వైసీపీ నిరుద్యోగులను తీరని అన్యాయం చేసిందని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ తనయుడు గొట్టిపాటి హర్షవర్ధన్ ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని మామిళ్లపల్లి గ్రామంలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ అభ్యర్థి కృష్ణప్రసాద్‌ను సైకిల్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ హర్షవర్ధన్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి కూటమి మేనిఫెస్టో, సూపర్‌సిక్స్ పథకాలను వివరించారు. అన్నివర్గాల పేదల బతుకుల్లో వెలుగు నింపాలన్న లక్ష్యంతో చంద్రబాబు పథకాలను రూపొందించారన్నారు. పథకాలను చూసి ఓర్వలేని జగన్‌రెడ్డి తప్పుడు ప్రచారాన్ని చేస్తున్నారన్నారు. జగన్‌రెడ్డి మాయ మాటలు నమ్మవద్దని కోరారు. గత ఎన్నికల్లో మాటిచ్చి మడమ తిప్పిన జగన్‌రెడ్డిని ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు. నవరత్నాల పేరుతో నయవంచనకు గురిచేశారన్నారు. ప్రతి పథకం మాటున ప్రజల నుంచే భారీ ఎత్తున డబ్బులు గుంజేశారన్నారు. నిత్యావసరాలు, కరెంట్ చార్జీలు, బస్సు చార్జీలు, గ్యాస్, ఇళ్ల, స్థలాలపై పన్నులు, చివరకు చెత్త పన్నులతో పేదల నడ్డివిరిచారన్నారు. ఐదేళ్లలో రాష్ట్రంలో అరాచకం, రౌడీయిజం, అవినీతి, అక్రమాలు తప్ప అభివృద్ధి అనే మాటే లేదన్నారు. ప్రజలు సంతోషాన్ని కోల్పోయారన్నారు. ఎక్కడ చూసినా ఏదో ఒక గొడవలు, దాడులతో ప్రజలను భయాందోళనకు గురిచేయడమే వైసీపీ నేతలు పనిగాపెట్టుకున్నారన్నారు. ఉద్యోగాలు రాక 21,575 మం ది యువత ఆత్మహత్యలకు పాల్పడ్డారని పార్లమెంట్ సాక్షిగా కేంద్ర మంత్రి వెల్లడించారని ఇది వైసీపీ చేతగాని పాలనకు నిదర్శనమన్నారు. రాష్ట్రం కోసం, మీ పిల్లల భవిష్యత్ కోసం కూటమిని అధికారంలోకి తీసుకురావాలని హర్షవర్ధన్ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.


మామిళ్లపల్లిలో ప్రచారం చేస్తున్న హర్షవర్ధన్.. జాగర్లమూడిపాలెంలో ఝాన్సీ ప్రచారం

మహిళా శక్తి పథకాలతో మేలు

ఇంటింటి ప్రచారంలో గొట్టిపాటి ఝాన్సీ

పంగులూరు, మే 8 : మహిళా శక్తి పథకాలతో పేదలకు మేలు చేకూరుతుందని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సతీ మణి గొట్టిపాటి ఝాన్సీ అన్నారు. టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్య ర్థిగా గొట్టిపాటిని, ఎంపీగా కృష్ణప్రసాద్‌ను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతూ మండలంలోని జాగర్లమూడి వారిపాలెం గ్రామంలో ఝాన్సీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చదువు కునే ఆడబిడ్డలకు రూ.15వేలు, 18 ఏళ్లు నిండిన మహిళలకు రూ.1500 సాయం అందజేస్తార న్నారు. ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్ సిలిండర్లు, డ్వాక్రాలకు రూ.10 లక్షల వరకు వడ్డీలేని రుణం, నిరుద్యోగులకు రూ.3వేల భృతి, రూ.4వేల పింఛన్, రైతులకు రూ.20వేల పెట్టుబడి సాయం ఇలా అనేక పథకాలవల్ల అన్నివర్గాల పేదలు ఆర్థికంగా బలపడతారని ఝాన్సీ తెలిపారు. కూటమి అభ్య ర్థులను ఆశీర్వదిం చి చంద్రబాబును మళ్లీ ముఖ్య మంత్రిగా గెలిపించుకోవాలని ఝాన్సీ కోరారు. కార్యక్రమంలో టీడీపీ, జన సేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగన్‌రెడ్డి నాటకాలను ప్రజలు నమ్మరు

టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కొండయ్య

చీరాల, మే 8 : జగన్‌రెడ్డి కపట నాటకాలను ప్రజలు ఇక నమ్మరని, వైసీపీలో అరాచకాలను అందరూ ఈసడించుకుంటున్నారని టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్య అన్నారు. టీడీపీ కూటమిని గెలిపించుకునేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. అభివృద్ధి..సంక్షేమం చంద్రబాబుకు రెండు కళ్లలాంటివన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుంటానని కొండయ్య హామీ ఇచ్చారు. బుధవారం రాత్రి కొండయ్య, తన మేనల్లుడు సినీ హీరో నిఖిల్ సిద్ధార్థ, టీడీపీ బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు సలగల రాజశేఖరబాబుతో కలసి రోడ్డుషో నిర్వహించారు. ముందుగా కారంచేడు గేటు సెంటర్లోని డాక్టర్ అంబేడ్కర్, బాబూ జగ్జీవన్ విగ్రహాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. కొండయ్య మాట్లాడుతూ సూపర్‌సిక్స్ పథకాలతో ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరుతుందన్నారు. పేదలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలన్నదే చంద్రబాబు ఉద్దేశమన్నారు. జగన్‌రెడ్డి ఒక చేత్తో ఇచ్చి మరో చేత్తో పదింతలు లాక్కున్నారని పలు అంశాలను కొండయ్య ఉదహరించారు. నిత్యావసరాల ధరలతో మూడుపూటలా తినలేని పరిస్థితి నెలకొందన్నారు. అన్ని సమస్యలకూ ఒక్కటే పరిష్కారం..అది చంద్రబాబును మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవడమని అన్నారు. 13వ తేదీ సోమవారం సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను (కొండయ్య), ఎంపీగా కృష్ణప్రసాద్‌ను గెలిపించాలని కొండయ్య విజ్ఞప్తి చేశారు. సినీ హీరో నిఖిల్ మాట్లాడుతూ మామయ్యను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మంచి, చెడులను ఆలోచించి చైతన్యవంతంగా ముందగుడు వేస్తే భవిష్యత్ తరాలకు మంచి నాయకత్వాన్ని అందించినవారవుతారన్నారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పిట్టువారిపాలెంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో కొండయ్య కుమార్తె శివనారాయణదేవి కూటమి శ్రేణులతో కలసి ఇంటి, ఇంటికి తిరుగుతూ సూపర్‌సిక్స్ పథకాలు, బీసీ డిక్లరేషన్‌పై కరపత్రాలను పంచుతూ ఓట్లను అభ్యర్థించారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా తన తండ్రి కొండయ్యను, ఎంపీ అభ్యర్థిగా కృష్ణప్రసాద్‌ను సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


రోడ్‌షోలో పాల్గొన్న కొండయ్య, హీరో నిఖిల్

పోలింగ్‌కు కౌంట్‌డౌన్ ప్రారంభం

- ప్రతి ఓటూ కీలకమే
- టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కొండయ్య

చీరాల, మే 8 : ఎన్నికల పోరులో చివరిదశకు వచ్చాం. కౌంట్ డౌన్ మొదలైంది. గెలుపు మనదే. అయినా అశ్రద్ధ వద్దు. మెజార్టీ తగ్గకుండా ఉండేందుకు ప్రతి ఓటు కీలకమే. కూటమి నాయకులు, శ్రేణులు ఓటర్లు పోలింగ్ బూత్‌కు వచ్చి ఓటు వేసేవరకు అవసరమైన కార్యాచరణపై ప్రత్యేక దృష్టి సారించాలని టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్య పిలుపునిచ్చారు. మండల పరిధిలోని ఈపురుపాలెంలో ఆంజనేయస్వామి గుడి వద్ద నుంచి బాయ్స్ హైస్కూల్ వరకు నిర్వహించిన రోడ్‌షోలో కొండయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ ప్రభుత్వంపై వ్యతిరేకత అనూహ్యంగా ఉందన్నారు. వైసీపీని సాగనంపేందుకు ప్రతి ఒక్కరు ఎన్నిక రోజు కోసం ఎదురు చూస్తుండటం అందుకు నిదర్శనమన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, ఎంపీ అభ్యర్థిగా తెన్నేటి కృష్ణప్రసాద్‌కు సైకిల్ గుర్తులపై ఓట్లు వేసి గెలిపించాలని కొండయ్య కోరారు. అందుకు రోడ్డులో సానుకూలస్పందన వచ్చింది. మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలు, సూపర్ సిక్స్ పథకాలు, బీసీ డిక్లరేషన్‌తో ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ఈపురుపాలెంలో రోడ్డుషోలో మాట్లాడుతున్న కొండయ్య

ఆంజనేయ స్వామికి అరటి పండ్ల పూజ



అద్దంకి, మే 8 : శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో అమావాస్య సందర్భంగా బుధవారం అరటిపండ్లతో వైభవంగా పూజను నిర్వహించారు. ప్రాతఃకాల సుప్రభాతం, గోపూజ, బిందెతీర్థం, అభిషేకం నిర్వహించారు. వేదపండితులు, అర్చకులు 11 ఆవృత్తములుగా స్వామి వారికి అరటిపండ్ల పూజ నిర్వహించారు. ఉభయ దాతలుగా గుంటూరుకు చెందిన న్యూ మార్నింగ్ స్టార్ ట్రావెల్స్ నిర్వహకులు పొనకాల శ్రీనివాసరావు కుటుంబసభ్యులతో పాల్గొన్నారు.

ఎన్నికలకు సర్వం సిద్ధం

చీరాలటౌన్, మే 8 : అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్లు టూ టౌన్ సీఐ సోమశేఖర్ అన్నారు. బుధవారం కొత్తపేట, ప్రసాద్‌నగర్, మూడు రోడ్ల జంక్షన్, శ్రీనివాస్ నగర్, పేరాల ప్రాంతాలలో కవాతు నిర్వహించారు. ప్రజలకు ఓటు హకుపై అవగాహన కల్పించారు. శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా అన్ని విధాలుగా చర్యలు చేపట్టినట్లు వివరించారు. స్టేషన్ సిబ్బంది, బీఎస్ఎఫ్ బృందం పాల్గొన్నారు.

టీడీపీతోనే దళితుల అభివృద్ధి

దళిత మహాసభ నేత పలతోటి

పర్చూరు, మే 8 : దళితుల అభివృద్ధి, సంక్షేమం టీడీపీతోనే సాధ్యమని ఏపీ దళిత మహాసభ ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షుడు పలతోటి ఆంజనేయ ప్రసాద్ అన్నారు. దళిత మహాసభ పర్చూరు నియోజకవర్గ అధ్యక్షుడు జూపూడి మార్క్ అధ్వర్యంలో నాగులపాలెం చర్చిలో పాస్టర్లతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో దళిత క్రిస్టియన్‌లు అభివృద్ధి చెందాలంటే టీడీపీ కూటమి ఎమ్మెల్యేగా ఏలూరి సాంబశివరావును, ఎంపీగా కృష్ణప్రసాద్‌ను గెలిపించుకోవాలన్నారు. కూటమి వస్తే చర్చిలు కూలుస్తారని, ముస్లింల రిజర్వేషన్‌ను ఎత్తేస్తారని వైసీపీ చేస్తున్న అసత్య ప్రచారాన్ని నమ్మొద్దన్నారు. ముస్లిం, మైనార్టీలు, ఎస్సీ, ఎస్టీలు ఐక్యతతో కూటమికి పట్టంగట్టాలని ఆంజనేయప్రసాద్ విజ్ఞప్తి చేశారు. సమావేశంలో దళిత మహాసభ కారంచేడు మండల అధ్యక్షుడు జొన్నలగడ్డ బుజ్జి, చిన్నగంజాం మండల అధ్యక్షుడు మొలతోటి జయప్రకాష్, పాస్టర్లు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న దళిత నాయకులు

పేదలకు అండగా సూపర్‌సిక్స్ పథకాలు

చినగంజాం, మే 8 : టీడీపీ కూటమి మేనిఫెస్టో పథకాలు ప్రజలకు అండగా ఉంటాయని టీడీపీ మండల అధ్యక్షుడు పొద వీరయ్య అన్నారు. మండలంలోని గొనసపూడి, కొత్తపాలెం, మున్నంవారిపాలెం గ్రామాల్లో కూటమి నాయకులు బుధవారం జోరుగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సూపర్‌సిక్స్ కరపత్రాలను పంపిణీ చేసి, పథకాలపై అవగాహన కల్పించారు. 13న జరిగే పోలింగ్‌లో టీడీపీ కూటమి ఎమ్మెల్యేగా ఏలూరిని, ఎంపీగా కృష్ణప్రసాద్‌ను సైకిల్ గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని కోరారు. గొనసపూడిలో ఆంజనేయస్వామికి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఇంకొల్లు : ఇంకొల్లులో కూటమి నేతలు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. బుధవారం జగడాలపేటలో ఏలూరి సాంబశివరావుని గెలిపించాలని మహిళలు,యువత ప్రచారం చేసారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు నాయుడు హనుమంతరావు, డాక్టర్ శ్యాంసుందర్, పాలేరు రామకృష్ణ, వీరగంధం ఆంజనేయులు, అంకమ్మచౌదరి, అనంతలక్ష్మీ, బిందు మాధవీ, మాధవీలత పాల్గొన్నారు.

ఏలూరి వెంట నడిచిన మహిళలు

నూతలపాడు (పర్చూరు) : పర్చూరు మండలం నూతలపాడులో నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి మహిళలు భారీగా తరలివచ్చి మద్దతుగా నిలిచారు. బుధవారం పర్చూరు మండలం నూతలపాడులో టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఏలూరి ప్రచారానికి విశేష స్పందన లభించింది. మహిళలు, యు వకులు, వృద్ధులు స్వచ్ఛందంగా తరలివచ్చి ఏలూరి వెంట నడిచారు. దీంతో వీధులు జనసంద్రంగా మారారు. అనంతరం ఏలూరి చర్చిలు, మసీదులు, ఆలయాల్లో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి విజేయ్‌కుమార్, కూటమి నాయకులు పాల్గొన్నారు.


ఏలూరి ర్యాలీలో పాల్గొన్న మహిళలు

Format C-1
(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases:
Name and address of Candidate : **ATLA CHINA VENKATA REDDY S/o. ATLA RAMI REDDY, R/o. Door No. 3-32-715, Flat No.203, Lakshmi Abode, Mahalakshmi Nagar, 13th lane, Pedda Cheruvu, Narasaraopet, Palnadu (Dt), 522601, Andhra Pradesh State**
Name of political party : **INDEPENDENT**
(Independent candidates should write "Independent " here)
Name of Election : **2024 GENERAL ELECTION TO ANDHRA PRADESH LEGESLATIVE ASSEMBLY**
Name of Constituency : **105 - ADDANKI ASSEMBLY CONSTITUENCY**

I, ALLA CHINA VENKATA REDDY (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedens:

Sl. No.	Pending Criminal Cases			Details about cases on convicting for criminal offences	
	Name of Court	Case No. and Status of case	Section(s) of Acts concerned and brief description of offence(s)	Name of Court & Date(s) of order(S)	Description of offence(s) & punishment imposed
1.	VII ADDL. District & Sessions Judge Ongole.	SC No. 379/2016 on the file of VII ADDL. Judge District & Sessions Judge Ongole and for Arguments	U/S 147, 148, 448, 302, r/w 149 of IPC The allegations as per the charged sheet on 10-04-2015 about 19:30 hrs. when the deceased sat infront of his house on cot the candidate along with other accused armed with deadly weapons formed into a unlawful assembly with a common intention to kill the deceased entered into his house and hacked the deceased and in that incident he died	Not Applicable	Not Applicable

(B) Details about cases of conviction for criminal offences

Sl.No	Name of court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	Maximum Punishment Imposed
1	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE
2	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE
3	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE

*In the case of election of Council of States or election to Legislative Council by MLAS, mention the election concerned in place of name of constituency

Sd/- **ATLA CHINA VENKATAREDDY**
MLA Contesting candidate, 105- Addanki Assembly Constituency (AP)